# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

సత్తుపల్లి ఆర్సీ, వేంసూర్, తల్లాడ, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి & మధిర రూరల్, ఏన్కూర్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :

సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి...






బుధవారం 25, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు




# అరకొర వసతులు .. అద్దె భవనాలు



- వెట్టి చాకిరి మాది పనికి తగ్గ వేతనం ఏది..?
- జిల్లాలో అంగన్వాడీల పరిస్థితి అగమ్య గోచరం
- ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రత్యేక ఉద్యమం

2లో

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - చిన్నారి బాలబాలికలకు విద్యాబుద్ధుల పునాది అంగన్వాడీ కేంద్రాలు.. ఆటపాటల చదువులతోపాటు చిన్నారి సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం అందించే దేవాలయాలు... అమ్మ ఒడిలాంటిదే అంగన్ బడి అనే అర్థానికి రూపం మారుతుంది. అరకొర వసతులు అద్దె భవనాలతో సతమతమవుతున్నాయి. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులు పనికి తగ్గ వేతనం రాక అర్ధాకలితో అలమటించాల్సిన పరిస్థితి నెలకొంది. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసి చిన్నారుల విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తామని చెప్పే ప్రభుత్వం మాటల్లో చిత్తశుద్ధి లేకపోవడం తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీల కేంద్రాల పరిస్థితి అధ్వానంగా మారాయి.



# ప్రజాభివృద్ధి కార్యక్రమాలను త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ప్రైవేటు కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి
- కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు
- ఖమ్మం నగరంలో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

6లో



# బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా భాద్యతగా విధులు నిర్వర్తించాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా భాద్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను అయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2లో...

# ఐదు పడకల ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా ప్రతిపాదనలు ఎమ్మెల్యే జారే

4వ పేజీలో...



# రూ .కోటి విలువ చేసే 319 కేజీల గంజాయి పట్టివేత

- పదిమంది నిందితులు అరెస్ట్
- పలు వాహనాలు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం

2వ పేజీలో...

భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)- ఆంధ్రా ఒరిస్సా బార్డర్ నుంచి రూ. కోటీ విలువ చేసే పెద్ద మొత్తంలో హైద%-%రాబాద్‌కు తరలిస్తున్న 319 కేజీల గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం పట్టుకున్నారు.ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. రూ. కోటీ విలువ చేసే గంజాయి,పది మంది నిందితులను, రెండు కార్లను, మూడు బ్కెకులను, తొమ్మిది సెల్ ఫోన్లను, పట్టుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబం పై గంజాయి నేరాల మరకలు. నిన్న మొన్నటి వరకు తండ్రి సదాయ్య గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతూ జ్కెలు పాల్కెతే.. అతని కుమారుడు నేరళ్ల అఖిల్ గంజాయి అక్రమ రవాణ చేస్తు ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డారు.. వీరికి మూడు రాష్ట్రాల్లో ఎన్ని కేసులు పెట్టినా.. గంజాయి అక్రమ రవాణ మార్గంలో ప్రయాణం చేస్తు నేరాలకు పాల్పడుతూ దర్జాగా తిరుగుతున్న మునవర్ అలీని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.

# రూ .కోటి విలువ చేసే 319 కేజీల గంజాయి పట్టివేత

తీగలాగితే డొంకంతా కదిలినట్లుగా మునవర్ అలీ పట్టుబ డిన నిందితులతో సంబంధం కలిగి ఉండడం కొస మెరుపు. కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకొని పది మంది నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేరుళ్ల అపర్ణ , కుమారుడు నేరేళ్ల అఖిల్ అంధ్రా ఒరిస్సా సరిహద్దు నుంచి కారులో 100 కిలలో గంజాయిని తరలిస్తూ తల్లి కొడుకులు పట్టుబ డడం ఒకంత విస్మయానికి గురి చేస్తుందన్నారు.నేరేళ్ల అపర్ణ భర్త నేరేళ్ల సదాయ్య కూడ గంజాయి వ్యాపారం చేస్తూ పలుమార్లు పోలీసులకుచిక్కి జైలు పాలయ్యారని తెలిపారు. ఈక్రమంలో ఆతడి వ్యాపారాన్ని ముందుకు తీసుక వెల్లడానికి అతని భార్య, కుమారుడితో కలిసి గంజాయి దందాను కొనసాగిస్తుందని అన్నారు. వీరి వద్ద నుంచి నేరేళ్ల అపర్ణ భర్త సదయ్యకు మిత్రుడైన నిమాజాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ మునవర్ అలీ అనే అతడు కూడ చేతులు కలిపాడన్నారు. మునవర్ అలీ నేరేళ్ల అపరర్ణ భర్త గతం ఇద్దరు కలిసి గంజాయి వ్యాపారం చేయగా ఇద్దరు 2017లో విజయవాడలోని భవాణి పురం పోలీస్ స్టేషన్‌లో గంజాయిలో కేసులో అరెస్టు కాబ డి జైలుకు వెళ్లారన్నారు. ఐనావారి తీరు మార్చుకోని నేరేళ్ల సదయ్య కుటుంబ మునవర్ అలీ ఇదే దందా ను కొనసాగిస్తూ మహారాష్ట్ర, నిజామాబాద్ మొదలైన ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తున్నాడన్నారు.ఈ క్రమంలో నేరేళ్ల అపర్ణ అమె కొడుకు నేరేళ్ల అఖిల్ ఇద్దరు నిజామాబాద్‌కు చెందిన మునవర్ అలీ కోసం గంజాయి తరలిస్తు ఉండగా భద్రాచలంలో నమ్మదగిన సమాచారంతో దాడి చేసి వీరి దందాకు ఎక్సైజ్ పోలీసులు తెరదింపారన్నారు.ఏపీలోని పసుపులంక, చింతూరు, మోతుగూడెం ప్రాంతాల నుంచిమునవర్ అలీ అనే వ్యక్తి మరి కొంత మందితో 319 కిలోల గంజాయిని తరలిస్తున్న క్రమంలో గంజాయిని తీసుకవస్తున్న వారంత పట్టుబ డ్డారు. వారిని విచారించగా నిజామాబాద్‌కు చెందిన మునవర్ అలీ మరి కొంతమంది స్మగ్లర్లు గంజాయిని తీసుకవస్తున్నపుడు ఎక్సైజ్ పోలీసులు పది మందిని అరెస్టు చేశారన్నారు

## భారీగా కేసులు..

మునార్ అలీపై భద్రాచలంలో నమోదు కాబ డిన కేసులతోపాటు గతంలో అనేకంగా కేసులు ఉన్నాయన్నారు. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహిమ్ ఉన్నీసా బేగం సిబ్బంది కలిసి ఐదు కేసుల్లో భారీ మొత్తంలో 319 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు.

## పట్టుకున్న గంజాయి వివరాలు..

అంధ్రా ఒరిస్సా బార్డర్ (ఏఓబీ) నుంచి హైదారాబాద్‌కు తరలిస్తున్న 319 కేజీల గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ శాఖ పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని తరలిస్తున్న రెండు కార్లు, ఒక స్కూటీని, మూడు బైక్‌లను 9 సెల్ ఫోన్ల ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 79.75 లక్షలు, రెండుకార్లు, స్కూటీ, బైక్ విలువ రూ. 21 లక్షలు మొత్తంగా రూ. కోటీ ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసుల్లో పది మంది అరెస్టుని అరెస్టు చేయగా నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఏపీ పసుపులంక నుంచి హైదారాబాద్‌కు స్కూటీపై తరలిస్తున్న 14 కేజీల గంజాయిని, చిత్తూరు నుంచి హైదారాబాద్‌కు కారులో తరలిస్తున్న 100 కేజీలు, ఏపీ లోని మోతుగూడెం నుంచి హైదారాబాద్‌కు కారులో తరలిస్తున్న 180 కేజీల గంజాయిని భద్రాచలం చెక్‌పోస్టు వద్దా పట్టుకున్నారు. మరో రెండు కేసుల్లో 25 కేజీల గంజాయిని పట్టుకున్నారు.14 కేజీల గంజాయిని హైదారాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో పతేనగర్ బాలనగర్‌కు చెందిన శక్తి రాహుల్, గోపిశెట్టి అక్షిత్‌లను అరెస్టు చేశారు.100 కేజీల గంజాయిని పట్టుకున్న కేసులో పెద్దాపల్లి జి ల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తల్లికుమారులు నేరేళ్ల అపర్ణ, నేరేళ్ల అఖిల్‌లను అరెస్టు చేశారు.180 కేజీల గంజాయి కేసులో బేగం బజార్‌కు చెందిన దత్తు పంచాల్‌ను అరెస్టు చేశామని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ జి.గణేష్ ఈఎస్ జానయ్యలు తెలిపారు. 20 కేజీల గంజాయిని హైదారాబాద్‌కు తరలించడానికి తరలిస్తున్న సమయంలో ఎస్టీఎప్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఒరిస్సా మల్కాన్ గిరి ప్రాంతానికి చెందిన గణేష్, శేఖర్ చౌదారిలను అరెస్టు చేశారు.గుంటూరుకు చెందిన బనిగెల మహేస్,బాపట్లకు చెందిన చేగుడి దినేష్ ఐదు కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎస్టీఎప్ పోలీసులు పట్టుకున్నారు.గంజాయిని పట్టుకున్న భద్రాచలం సీఐలు రహిమ్ ఉన్నీసా బేగం,ఎస్ రమేష్,ఎస్సైలు కే.గౌతం, అల్లూరి సీతామారామరాజు, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ అలీం, కానిస్టేబుళ్లు కె. బాబు, వీరబాబు, రాకేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్‌రావులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# అరకొర వసతులు .. అద్దె భవనాలు





మొదటి పేజీ తరువాయి

చాలీచాలని డబ్బులతో కేంద్రాల నిర్వహణ కత్తి మీద స్వాముల మారినప్పటికీ తప్పదు అన్నట్లు ఎంతో అష్ట కష్టాలకోర్చి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు పడ్డ అంగన్వాడి కేంద్రాల పరిస్థితి పాలన ప్రభుత్వం మారి అంగన్వాడీ కేంద్రాలను ప్రతిష్ట పరిస్తామని హామీలు ఇచ్చిన నేతలు హామీలను బుట్ట దాక వేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీ కేంద్రాల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వేతనాలు పెంచుతామని అనేక మౌలిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తామని హామీలు ఇచ్చిన నేతలు ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి.

### అప్ గ్రేడ్ తో పాటు అవస్థలు ఎన్నో...

భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సుమారు 626 కు పైగా అంగన్ వాడి కేంద్రాలు ఉన్నాయి. ఆ కేంద్రాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మినీ కేంద్రాలుగా నిర్వర్తిస్తున్న అంగన్వాడీలు ఉపాధ్యాయులకు వేతనాలను సైతం పెంచుతూ జనవరి 2024న మెయిన్ గా అప్ గ్రేడ్ గా చేశారు. వీటితోపాటు రూ 7800 వేతనాలు ఉండగా అదే ఉపాధ్యాయులకు రూ 13, 650 వేతనాలు పెంచిన ప్రభుత్వ కృషి కి ప్రతి ఒక్కరు అభినందించారు. వేతనాలు పెంచారంటూ సంబరపడే లోపే ఆ సంబరం కాస్త ప్రభుత్వం సద్దుమణిగించింది. ఇటీవల కాలంలో పెంచిన వేతనాలను ప్రభుత్వం నాలుగు నెలలుగా అమలు చేయకపోగా కోట్లాది రూపాయలు వేతన బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. గతంలో అమలవుతున్న రూ 7800 వేతనాలను ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తూ ఆ వేతనాలతోనే అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యత కూడా ఉపాధ్యాయులపై పడింది. దీంతో ఉపాధ్యాయులు చాలీచాలని వేతనాలతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ కష్టతరంగా మారింది. అంగన్వాడి కేంద్రాల ఇంటి అద్దె చెల్లించడం, కూరగాయలు, గ్యాస్ కొనుగోలు తదితర అంశాలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలపై దృష్టి సారిస్తుందని ఆశపడ్డ ఉపాధ్యాయులకు నిరాశ మిగిల్చింది.

### పైసలు తక్కువ పని భారం ఎక్కువ

రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చిన తర్వాత అనుకున్న స్థాయిలో ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిరాశపరిచింది. నాలుగు నెలల పాటు పెండింగ్లో ఉన్న వేతనాలు రాక అవస్థలు పడుతున్న అంగన్వాడి ఉపాధ్యాయులు ఇబ్బందులతో పాటు పని భారం కూడా ఎక్కువైందని లబోదివ్వమంటున్నారు. ప్రధానంగా మెయిన్ అంగన్వాడీ కేంద్రాలకు ఆయాలను కేటాయించకపోగా, ఆయా చేసే పనులు కూడా ఉపాధ్యాయులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను తీసుకురావడం, అంగన్వాడి కేంద్రాన్ని శు భ్రపరచడం, వంట వార్పు చేయడం దీనితో పాటు ప్రీ స్కూల్ నిర్వహణ గర్భిణీ బాధితులకు ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా మారిందని అంటున్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన ఫోన్ యాప్ లో ఎన్ హెచ్ టి ఎస్ పోషన్ ట్రాకర్స్ వంటి నిత్యం అధికారులకు నమోదు చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఎత్తు, బరువు, ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు గమనించి ప్రతి బుధవారం టీకాలు వ్యాధినిరోదక శక్తిని పెంచేందుకు పూర్తిస్థాయిలో ఆరోగ్య చికిత్సలు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులను తిరిగి ఇంటి వద్దకు చేర్చే బాధ్యత తమపైనే ఉందని దానితోపాటు గర్భిణీలకు బాలింతలకు ఆరోగ్య సలహాలు సూచనలు ఇచ్చేందుకు నిత్యం గృహ సందర్శన చేపట్టాలన్నారు. అంతేగాకుండా గర్భిణీలకు స్త్రీ మంతాలు, పిల్లల అక్షరాభ్యాసాల వంటి కార్యక్రమాలు కూడా తమ ఖర్చులతోటే చేపట్టడం ఎంతో ఇబ్బందిగా మారిందని తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీలను దృష్టిలో ఉంచుకొని పెంచిన వేతనాలను తక్షణమే విడుదల చేయాలని అంగన్ వాడిని బలోపేతం చేసేందుకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పక్కా భవనాలు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి భారం పడకుండా చేయాలని అంగన్వాడి ఉపాధ్యాయులు వేడుకుంటున్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా భాధ్యతగా విధులు నిర్వర్తించాలి

మొదటి పేజీ తరువాయి



పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా నిత్యం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.అదే సమయంలో పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమణారెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

# కేబుల్‌రెడ్డి హీరో సుహాస్‌ని కలిసిన చైర్‌పర్సన్

### కేబుల్ నెట్వర్క్ వారు పడే ఇబ్బందులు కేబుల్ రెడ్డి మూవీ



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల పరిధిలోని రుద్రంపూర్‌లో గతవారం రోజులుగా నిర్వహిస్తున్న కేబుల్ రెడ్డి మూవీ షూటింగ్‌లో మంగళ వారం కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిని మూవీ టీం లంచ్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మీ కేబుల్ రెడ్డి హీరో సుహాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి ఇంకా ఎన్నో సినిమాలలో నటించాలని వారిని ఆశీర్వదించారు. అనంతరం కేబుల్‌రెడ్డి హీరో డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ డిష్ టీవీలు ఎక్కువగా అయ్యాయని కేబుల్ నెట్వర్క్ అంతరించి పోతున్నందున ఒక మధ్యతరగతి కేబుల్ కేబుల్ నెట్వర్క్ ఓనర్ పడే కష్టాలు ఎలా ఉంటాయో తెలియజేస్తూ సినిమాను అందరూ కుటుంబ సమేతంగా చూసే విధంగా రూపొందిస్తున్నామని వారన్నారు. ఈ కేబుల్‌రెడ్డి మూవీలో హీరోగా సుహాస్ నటించగా హీరోయిన్‌గా శాలిని నటించారు. డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రొడ్యూసర్‌గా బాలు వాళ్లు ఫణిఆచార్య చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ కేబుల్ రెడ్డి సినిమా ప్రతి ఒక కుటుంబాన్ని ఆకర్షిస్తుందని నిజజీవితంలో కేబుల్ ఆపరేటర్లు పడే బాధలు కంటికి కనిపించేలా చిత్రం నిర్మిస్తున్నారన్నారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమాలుచేపట్టాలి

### మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు...

### ఆంధ్రాలో విలీనమైన గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలి






**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలం పట్టణంలో ప్రజా సమస్యలు గుర్తించి ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కాలనీలో సిపిఎం శాఖ 8వ మహాసభ కుంజ మంగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం జరిగిన సిపిఎం పార్టీ 8వ మహాసభకు ముఖ్యఅతిగా విచ్చేసిన ఆయన ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలు ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, రోజురోజుకీ పేదరికంలోకి నెట్టబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కనీసం కనీస సౌకర్యాలు కూడఅందని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. మంగళవారం నిర్వహించిన మహాసభలో ఆంధ్రాలో వీలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కాలనీలో అలాగే అంగన్వాడి సెంటర్ కు పక్కాభవనం మంజూరు పిల్లల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని, సిసి రోడ్లు,కరెంట్, పలు సమస్యలపై తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి, పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎం వి ప్రసాద్ రావు, డి సీతాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు ఎంవిఎస్ నారాయణ, ముంద్రు ఝాన్సీ, కనక శ్రీ, హైమావతి, సత్యవతి, రుక్మిణి, దేవి, మంగమ్మ, రామిరెడ్డి, గొడ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### ప్రిన్సిపల్ వై చిన్నప్పయ్య





**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)-** ప్రపంచంలో యువత అత్యధికంగా ఉన్న దేశం భారతదేశమని, విద్యార్థులు గా ఉన్నప్పుడే సేవా కార్యక్రమాలను అలవర్చుకుంటే భవిష్యత్తులో మెరుగైన సమాజ నిర్మాణంలో వ్యక్తులుగా తమ వంతు పాత్ర పోషించగలరని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య అన్నారు. జాతీయ సేవ పథకం ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ పి కృష్ణవేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిన్నప్పయ్య మాట్లాడారు. మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపు నా కోసం కాదు మీకోసం అనే నినాదంతో యువత పయనించాలని, విద్యార్థులుగా ఉన్నప్పుడే సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞ చేయడం అదేవిధంగా విద్యార్థులకు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర అనే అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహించడం పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణవేణి, టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరరావు, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ రాకేష్, శ్రీరామపి. వెంకటేశ్వర్లు, జి శేఖర్ ,టి రాజు, బి సరిత, టి.సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# టేకులపల్లిలో హెల్మెట్ డ్రైవ్ నిర్వహించిన ఎస్ఐ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లిలో వాహనాదారులకు హెల్మెట్ డ్రైవ్‌ను ఎస్ఐ సురేష్ వ ం ం గ ళ వా ం ం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న పలువురికి మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం జరిమానా విధించడంతో పాటు, వారికి రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు హెల్మెట్ ధరించడం వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయో వివరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీలో కార్మిక సంఘాలను పునరుద్ధరించాలి

### టీఎంయూ "రీజినల్ కార్యదర్శి కృష్ణ '



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల వివక్షత చూపుతుందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి ఏ కృష్ణ అన్నారు. ఇల్లందు డిపో లో జరిగిన మహాసభలో కృష్ణ మాట్లాడారు.కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని తక్షణమే ఆర్టీసీలో కార్మిక సంఘాల పునరుద్ధరించాలని, అదేవిధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీలో రాజ్యాంగ విరుద్ధం గా కార్మిక సంఘాలనురద్దు చేయడం వల్ల ఇవాళ కార్మిక చట్టాలు అమలు చేయకుండా యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఆర్టీసీ కార్మికులను మనో ఆవేదనకు గురిచేస్తూ తీవ్ర ఇబ్బందుల గురిచేస్తూ వేధిస్తున్న పరిస్థితి రోజురోజుకు పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్టీసీలో ఉద్యోగనియమాకాలు జరిపి కార్మికులపై పనివారాలను తగ్గించాలని, ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తే తప్ప ఈ సమస్యలు పరిష్కారం కావని తక్షణమే మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాల పట్ల చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహా లక్ష్మి పథకం అమలు చేయడంలో సంస్థ విజయం సాధించిన విషయం అందరికి తెలిసిందేనని ప్రధాన పాత్ర పోసించిన కార్మికుల సాధక భాధలను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.చిన్న చిన్న పొరపాట్ల కు కూడా సస్పెండ్ చేయడం చాలా దారుణమని అన్నారు.టీఎంయూ నాయకులు సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీకి ఇవ్వాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలనీ, ఆర్టీసీ వాడుకున్న సిసిఎస్, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి, పిఎఫ్ డబ్బులను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం డిపో కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపో కార్యదర్శి ఎస్.కె. ఖలీల్ పాషా, అధ్యక్షులు పి. కృష్ణయ్య, టి. శ్రీధర్, ఆర్. జగన్ శ్రీను, వజ్జ బాబు, జి. రవి, ఉప్పలయ్య, ఎన్. ఆర్. శేఖర్, ఎండి.పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జాతీయస్థాయి ఆటల పోటీలకు నవభారత్ విద్యార్థుల ఎంపిక



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 17 నుండి 19వ తేదీలలో నల్గొండ ఏకశిలా అడ్వాన్స్ డ్ లెర్నింగ్ స్కూల్ లో జరిగిన సి.బి.యస్.ఈ.క్లస్టర్ -7 అథ్లెటిక్స్ పోటీలలో పాల్వంచ లోని నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. అండర్- 14 విభాగంలో షార్ట్ పుట్ నందు బి.దియా సిల్వర్ మెడల్ కైవసం చేసుకోగా ,అండర్ -19 విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో టి.జ్ఞానవి గోల్డ్ మెడల్ సాధించింది. వీరిరువురు అక్టోబర్ -6 నుంచి వారణాసిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జ్ఞానవి అథ్లెటిక్స్‌తో పాటు స్కేటింగ్ పోటీలలోను అద్భుతంగా రాణించి మూడు మెడల్స్ సాధించింది. వీరిరువురిని పాఠశాల ప్రిన్సిపల్ యం.వి.ఎస్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ ఎ. శ్రీదేవి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలలో ఆసక్తి కనబరిస్తే వారిలో మానసికోల్లాసంతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించవచ్చునన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతియేటా జాతీయ స్థాయికి ఎంపిక కావడం హర్షణీయం అని అభిప్రాయపడ్డారు. వీరికి పాఠశాల అథ్లెటిక్ కోచ్ పవన్ కళ్యాణ్ శిక్షణను అందించారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్).** సింగరేణి కార్మికులకు ఇవ్వాల్సిన లాభాల వాటా పట్ల మోసాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపు మేరకు ఇల్లందులో మంగళవారం జగదాంబ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు తెలంగాణ ఉద్యమ పోరాట నాయకులు దిండి గల రాజేందర్, మాజీ టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా అధ్యక్షులు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సుదర్శనం రంగనాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు గత ఆర్థిక సంవత్సరం 2022-2023 లో రూ 2222 కోట్లు లాభాలు వచ్చాయని ఇందులో ఎటువంటి మినహాయింపులు చేయకుండా దీనిలో 32 శాతం అనగా దాదాపు అక్షరాల రూ 710 కోట్లును కార్మికులకు కేసీఆర్ ప్రభుత్వం పంచడం జరిగిందని,అప్పుడు కార్మికులకు సగటున రూ 1లక్షా 60 వేలు లాభాల వాటాగా వచ్చిందన్నారు. ఈ ఏడాది సింగరేణి సంస్థకుఅక్షరాల రూ 4701 కోట్లు లాభాలు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా 33 శాతం లాభాలు ప్రకటిస్తే మొత్తంగా దాదాపు అక్షరాల రూ 1551 కోట్లనుసింగరేణి ఉద్యోగులకు పంచాల్సి ఉందన్నారు. అలా పంచితే ఒక్కో కార్మికునికి సగటున రూ 3 లక్షల 70 వేలు ఉండేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన లాభాల నుండి రూ 2,389 కోట్లను అభివృద్ధి అని పక్కన పెట్టి రూ 2,412 కోట్లను మాత్రమే అనగా 33 శాతం పంచి కార్మికులకు ఒక్కలక్షా తొంబాయివేల రూపాయలు సగటున వస్తున్నాయని చెప్పి సింగరేణి కార్మికులను నిండా కాంగ్రెస్ ప్రభుత్వం ముంచిందన్నారు. గతంలో కూడా అభివృద్ధి జరిగిందని, జయపూర్ ధర్మల్ విద్యుత్ కేంద్రాన్ని స్థాపించినప్పుడు కానీ, నైని బ్లాక్ మొదలైనప్పుడు కానీ, సోలార్ ప్లాంట్ల నిర్మాణాలప్పుడు కానీ, కొత్త ఘనులు వచ్చినప్పుడుకాని, ఇలా అభివృద్ధి కోసం ఏ ప్రభుత్వమూ నిధులను మల్లించలేదని, ఈసారి జరుగుతున్న ఈ మోసాన్ని ఎండగడుతూ కార్మిక పక్షాన నిలబడిన సంఘంగా టీబీజీకేఎస్, బిఆర్ఎస్ శ్రేణులు పోరుబాట బట్టాయని తెలిపారు. సింగరేణి కార్మికులు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాదని అధికారాన్ని కార్మికులు ఏఐటీయూసీకి అందించారని తెలిపారు.సింగరేణి కార్మికులకు జరిగిన అన్యాయాన్ని దానిలోని వాస్తవాన్ని గ్రహించి భాధ్యత గల సంఘంగా ఏఐటియుసి కార్మికులవైపు నిలబడాలని కోరుచున్నామన్నారు. సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ రూ 5000 లు బొనస్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, అవుట్సోర్సింగ్ పేరుతో కార్మికుల పొట్టకొట్టొద్దని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, దేవిలాల్ నాయక్,ఇల్లందు మున్సిపల్ 11వార్డు కౌన్సిలర్ జెకె శ్రీను, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఇల్లందు మండలం ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక,మాజీ వైస్ ఎంపీపీ దాసం ప్రమోద్కుమార్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బావు సింగ్, ఇల్లందు పట్టణ కమిటీ,లాల్ సింగ్, అబ్దుల్ నబీ, ఎండి జబ్బార్,గిన్నారపు రాజేష్, సన రాజేష్, సామల రవితేజ,ఈదుల ముత్తయ్య, తెలంగాణ ఉద్యమ నాయకులు ఎస్. కె కాజా,17వార్డు ఎస్.కె కాజా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 25, సెప్టెంబర్ 2024

# ముక్తార్ పాషా విప్లవోద్యమ వేగుచుక్క

## వర్ధంతి సభలో సాదినేని వెంకటేశ్వరరావు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాష విప్లవ ఉద్యమంలో వేగుచుక్క గా వెలుగును అందించాడని ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షుడు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. ముక్తార్ పాష నాలుగో వర్ధంతి సందర్భంగా ఇల్లందులో ఆయన చిత్రపటానికిపూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో ఎస్. వి మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాటంలో చురుకైన నాయకుడిగా పనిచేశాడని, పుల్లారెడ్డిపై అవాకు లు,చెవాకులు అసహ్యకరమైన విమర్శలు చేసిన నాయకులు నేడు సిపికి వారసులమని, ప్రతిఘటన పోరాట బాటలో పయనిస్తున్నా మని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న హిందుత్వ బ్రాహ్మణీయ ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా ఆదివాసీలను అడవుల నుండి తరిమివేస్తున్న దుర్మార్గానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాల నిర్మాణంను బలోపితం చేయాలని ఇలాంటి సందర్భంలో కా. పాషన్న లేని లోటు కనిపిస్తుంద ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య, జిల్లా కార్యదర్శి ఎండి రాసుద్దిన్, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల రమేష్, నాయకులు ఉపేందర్, జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర కార్యదర్శి కాపు కృష్ణ, చారి, మహేందర్, జ్ఞానయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి





**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి సూచించారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. కోర్టు ఆవరణలో ఉన్న చెత్తను న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తొలగించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం గాంధీ జయంతి సందర్భంగ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించుకోవడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, ఏపీపీలు పివిడి లక్ష్మి, ఎన్. లావణ్య, విశ్వశాంతి, నాగలక్ష్మి, లాడ్స్ ఊట్కూరు పురుషోత్తమరావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు, ఏపూరి బాబురావు, కటికం పుల్లయ్య అనుబ్రోలు రాంప్రసాదరావు, పిట్టల రామారావు, మల్లెల ఉషారాణి, మెండు రాజమల్లు, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉద్యోగులు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, మీనా కుమారి, ప్రమీల, కృష్ణకుమారి, యాధా రమణ, దీకొండ రవి, ఉష, సిస్టమ్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టి.పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాద్ గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ను కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచకు చెందిన కాంగ్రెస్ నాయకులు డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కొత్వాల తో పాటు 50 మంది ముఖ్య నాయకులు పాల్వంచ నుండి 12కార్లలో హైదరాబాద్ కు వెళ్లి కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ పటిష్టత గురించి చర్చించారు. కార్యకర్తలు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. పాల్వంచ నుండి హైదరాబాద్ కు వెళ్లిన వారిలో కొత్వాల తో పాటు జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు బరిపటి వాసుదేవ రావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఐదు పడకల ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా ప్రతిపాదనలు ఎమ్మెల్యే జారే



- సహాయక సంఘాల రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- లక్ష మంది డ్వాక్రా మహిళలకు ఉపాధి చూపడమే నా లక్ష్యం
- 90 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ







**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) :** ఐదు పడకలుగా ఉన్న చంద్రుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి రూ 90 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు చేరుకొని విద్యార్థుల గౌరవ వందన స్వీకరించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రూ 47.5 లక్షలతో సీసీ రోడ్లు, ప్రహరీ గోడ, పాఠశాల ప్రాంగణం మట్టితో చదను చేయటం వంటి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశం మందిరంలో ఐకెపి సహాయక సంఘాల మహిళలకు నాటు కోళ్ల పెంపకం యూనిట్లకు సంబంధించి రూ 8 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాలకు చేరుకుని పాఠశాల నుంచి జాతీయ రహదారి వరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు రూ 18 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. అక్కడి నుండి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ 10 లక్షలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బీసీ గర్ల్స్ హాస్టల్ వద్దకు చేరుకొని హాస్టల్ కి వెళ్లడానికి సిసి రోడ్డు నిర్మాణానికి రూ 7 లక్షలు, చంద్రుగొండ సబ్ స్టేషన్ కు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ 7.50 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చదువుతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులు కూడా విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తారన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న గోల్ సాధించాలన్నారు. అలాగే చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం ఐదు పడకలు మాత్రమే ఉన్నాయని దీంతో రోగులు ఇబ్బందులు గురవుతున్నారని దీని దృష్టిలో పెట్టుకొని, 10 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. రోగులు తాకిడి మరింతగా ఉంటే అవసరమైతే 30 పడకలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. డ్వాక్రా మహిళలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ కాళ్లపై తాము నిలబడి కుటుంబాన్ని పోషించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా మహిళలు డైరీ ఫార్మ్, కోళ్ల పెంపకం, తేనె తీగల పెంపకం, ఎదురు, ములగ, వంటి ఉత్పత్తులపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు లక్ష మంది మహిళలకు ఐకెపి ద్వారా ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గోల్ పెట్టుకోవడం జరిగిందన్నారు. డ్వాక్రా సంఘాలు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను కూడా మార్కెట్ లో అమ్ముకునే విధంగా కృషి చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మూడు లక్ష్యాలను ఎంచుకోవడం జరిగిందన్నారు అందులో మొదటిది విద్య, వైద్యం, గ్రామాల్లో మౌలిక వసతులు, వీటి పైన ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనులు, ఏ గ్రామంలో ప్రభుత్వం చేత ఉపాధి పొందుతున్నారు. దానికి సంబంధించిన వివరాలతో కూడిన బోర్డులను కూడా ఏర్పాటు చేసి ప్రజలకు అర్థమయ్యేలా ఉంచుతానన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, వెంకట ప్రకాష్, ప్రవీణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, ఆర్ఐ అక్బర్ బాబా, హాస్టల్ వార్డెన్స్ కవిత, సుజాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నల్లమోతు రమణ, గాదె శివప్రసాద్, సంకా శంకర్, బడుగు శంకర్, మెకానిక్ చారి, వేముల కోటి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచు రుక్మిణి, కళ్యాణపు శంకర్, నున్న వెంకటేశ్వర్లు, చాపలమడుగు రాములు, బాలాజీ నాయక్, పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి ఆటల పోటీలు ప్రారంభం..

## ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్రుగొండ జోనల్ స్థాయి ఆటల పోటీలను మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండేటి ఆనంద్ కుమార్ జ్యోతి ప్రజ్వలం చేసి అనంతరం, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జోనల్ స్థాయి పోటీలలో జూలూరుపాడు చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని ప్రభుత్వ – ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 220 మంది పాల్గొంటున్నారన్నారు. ఈ పోటీలలో జూనియర్– సీనియర్ రెండు క్యాటగిరిలో జరుగుతున్నాయని, ఈ పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. పోటీల్లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఎస్జిఎఫ్ సెక్రెటరీ నరేష్ స్పోర్ట్స్ ఫ్లాగ్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూడు మనలాల్లోనే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకులాల ప్రిన్సిపాల్లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి అండగా సిపిఐ



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** మండలంలోని పేరాయి గూడెం పంచాయతీ లో గల నల్లమల గిరి ప్రసాద్ నగర్ లో నివాసం ఉంటున్న రామ బ్రహ్మచారి అనే వ్యక్తి కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం అతనికి సిపిఐ పార్టీ అండగా నిలించింది. సిపిఐ నియోజకవర్గ నాయకులు సయ్యద్ సలీం ఆధ్వర్యంలో 25 కేజీలు రైస్, రూ. 2500ల నగదు సహాయం చేశారు. వారి కుటుంబానికి సీపీఐ పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, మండల కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ విజయ్ కాంత్, సత్యం, చెన్నారావు, అబ్బాస్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సత్యనారాయణ

**-ఉత్తమ ఎంఈఓ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం**

**- ఉపాధ్యాయుల ప్రశంసలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ఎంపికైన పెనుబల్లి మండలం ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ ను మంగళవారం ఘనంగా సత్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ ఇటీవల సెప్టెంబర్ 5, 2024న ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ఎంపికైన జడ్పీహెచ్ఎస్ వి ఎం బంజర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తెనపల్లి సత్యనారాయణని ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. 12 సంవత్సరాలకు పైగా మండల విద్యాశాఖ అధికారిగా చక్కటి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, సమయ పాలన పాటిస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులని పలువురు అధ్యాపకులు కొనియాడారు. సమస్యలను పరిష్కరిస్తూ తలలో నాలుకల సత్యనారాయణ సేవలతో అవార్డుకే వన్నె తెచ్చిన సత్యనారాయణ సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ ఉత్తమ ఎంఈఓ గా ఎంపిక కాబడి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఉపాధ్యాయ వృత్తికి దక్కిన గౌరవమని అవార్డుకే న్యాయం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వి ఎం బంజర ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి వి రామా రావు ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు అవార్డు గ్రహీతను చాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# వర్తక సంఘం అధ్యక్షులుగా నాగు బండి ఏకగ్రీవం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వియం బంజర్ వర్తక సంఘం నూతన కమిటీ ని మంగళవారం ఎందుకున్నారు. పెనుబల్లి మండలం గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విఎం బంజర్ వర్తక వ్యాపారులు సమావేశమై నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. వియ్యం మంజూరు వర్తక సంఘం అధ్యక్షులుగా నాగ బండి ప్రభాకర్ ఏకగ్రీవంగా నియమితులైయ్యారు. ఉపాధ్యక్షులుగా కొణిజేటి కృష్ణారావు, గౌరవ అధ్యక్షులుగా ఆచంటి పుల్లారావు, కోశాధికారిగా కేతేపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా మిట్టపల్లి నరేంద్ర, సహాయక కార్యదర్శిగా పాలెపు సతీష్ ఎన్నికైనట్లు నూతన కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఆచంటి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.

# క్రాంతి కళాశాలలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:-**

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ,ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి స్ఫూర్తితో విద్యార్థులు నిజ జీవితంలో సేవా తత్పరత పెంచుకోవాలని సమాజ శ్రేయస్సు కోసం తమదైన శైలిలో ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు. అదేవి ధంగా విద్యార్థులు చదువుతోపాటుగా జ్ఞానాన్ని సేవా గు ణాన్ని పెంపొందించుకోవాలని అర్ధవంతమైన, భవిష్యత్తు నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వివరి ంచారు. ఎన్ఎస్ఎస్ చిహ్నం నిరంతరాయంగా మార్పును సూచిస్తుందని, మానవజాతి సంక్షేమాన్ని కోరుకుంటుందని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి, గ్రామ పునర్నిర్మాణం కోసం, వీలైనంత సహాయపడాలని సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ప్రకృతి విపత్తుల సందర్భంగా సహకారాన్ని అందించాలని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని వివరించారు. అదేవిధంగా ప్లాస్టిక్




వాడకం, ధూమపానం, మద్యపానం, వాటి వల్ల కలిగే అనర్ధాలను మీ గ్రామాలలో నివాస ప్రాంతాలలో తెలియజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస ఎస్పిఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్, వేణు,నరేందర్, నాగలక్ష్మి, చైతన్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవులు కాదు స్థలాలు ముఖ్యం

**-తక్షణమే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి**

**-మండలాల్లోనూ ఈ ప్రక్రియ చేపట్టాలి..**

**-జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం**

**-టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం నిర్ణయాలు**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగర పరిధిలోని జర్నలి స్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ (టీ.డబ్ల్యూ.జే.ఎఫ్) విజ్ఞప్తి చేసింది. మంగళవారం ఖమ్మం మంచికంటి ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా కమిటీ సమావేశంలో చేసిన తీర్మానాలను అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి లు ప్రకటించారు. ఖమ్మం జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో కూడా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఖమ్మం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ లో రూ.1100 రుసుం వసూలు చేసిన ప్రతి జర్నలిస్టుకు రశీదులు ఇవ్వాలని, సభ్యుల లిస్ట్ బహిరంగంగా ప్రకటించాలని కోరారు. హౌసింగ్ సొసైటీలో పదవుల కోసం తమ సంఘం వెంపర్లాడటం లేదని, జర్నలిస్టుల ప్రయోజనాల కోసం తమ సంఘం ఎలాంటి సహాయ సహకారాలు అందించేందుకు అయినా సిద్ధమని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని కమిటీ ఏకగ్రీవంగా అభిప్రాయ పడింది. ఖమ్మం నగరంలో సొసైటీలో సభ్యత్వం ఉన్న ప్రతి జర్నలిస్టుకూ ఇండ్ల స్థలం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తమ సంఘంకు పదవులకన్నా ఇండ్ల స్థలాలు మంజూరు మాత్రమే ముఖ్యమని తెలిపారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సాతుపాటి రామయ్య, జక్కంపూడి కృష్ణ, బాలకృష్ణ, బోయినపల్లి అంజయ్య, మోహన్ రావు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో బి.జే.పి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు నారపరాజు రామచంద్ర రావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం పట్టణంలోని జిల్లా కోర్టు వద్ద బిజెపి లీగల్ సెల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీమతి సుగ్గల లలిత ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు నారపరాజు రామచంద్ర రావు హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ,గతంలో మునుపెన్నడూ లేని విధంగా ఖమ్మం జిల్లాలో రికార్డు స్థాయిలో బిజెపి సభ్యత్వ నమోదు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలో పర్యటించిన రామచంద్రరావు జిల్లా కోర్టు ప్రాంగణం వెలుపల పెద్ద ఎత్తున న్యాయవాదులు బిజెపి ప్రాథమిక సభ్యత్వాన్ని తీసుకున్న నేపథ్యంలో వారందరికీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ, ప్రపంచంలో అతి ఎక్కువ సభ్యులు ఉన్నటువంటి రాజకీయ పార్టీ గా బిజెపి ఆవిర్భవించిందని, ప్రపంచంలో ఒకప్పుడు అతి ఎక్కువ సభ్యులు ఉన్న చైనా కమ్యూనిస్టు పార్టీ ని దాటి పదికోట్ల మంది సభ్యులుగా బిజెపి చరిత్ర సృష్టించిందని దీనికి ప్రధాన కారణం నరేంద్ర మోడీ పాలన అని అన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ




నాయకత్వానికి ఆకర్షితులై పెద్ద సంఖ్యలో బిజెపిలో ప్రాథమిక సభ్యత్వం తీసుకుంటున్నారని, ప్రముఖంగా న్యాయవాదులు డాక్టర్లు మేధావులు, రైతు సోదరులు యువకులు నిరుద్యోగులు భారతీయ జనతా పార్టీల పెద్ద ఎత్తున చేరుతున్నారని, తెలంగాణలో కూడా ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతున్న భారతీయ జనతా పార్టీ అతి ఎక్కువ సభ్యత్వాలను నమోదు చేయబోతున్నదని ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు జరుగుతున్నదని ఎందుకు కృషి చేస్తున్న బిజెపి నాయకులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాదులు శ్రీ సుగ్గల వెంకట గుప్తా, గొల్లమూడి సత్య ప్రసాద్, ఆమనగంటి వెంకటరమణ, అర్మారు రామారావు, మల్లాది వాసుదేవరావు , బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ నున్న రవి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, బిజెపి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత, తదితరులు పాల్గొన్నారు

# పెనుబల్లి మండలంలో కుండపోత వర్షం

## - సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు
## - దబ్బులు వర్షంగా అభివర్ణం





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలంలో వర్షం దంచి కొట్టింది. మంగళవారం సాయంత్రం ఒక్కసా రిగా వాతావరణంలో మార్పులు సంభవించి ఆకాశమంత మేఘా వృతమై ఉండబోత వర్షం కురిసింది. వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో కొత్తగూడెం రోడ్డులో ని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమ యమయ్యాయి. ఒకసారిగా వర్షం కురవడంతో జనజీవనం స్తంభిం చింది. వాహనదారులు, చిరు వ్యాపారస్తులు ఇబ్బందులకు గుం యాన్రారు. మండలంలో కుండపోత వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పత్తి, వరి పొలాలకు నీరు లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు చూస్తున్న సమయంలో మంగళవారం గంటకు పైగా కురిసిన భారీ వర్షంతో రైతుల ఉపశమనం పొందారు. ఈ వర్షా లు డబ్బులు వర్షంగా రైతులు అభివర్ణిస్తు సంతోషం వ్యక్తం పరుస్తున్నారు.

# ప్రజాభివృద్ధి కార్యక్రమాలను త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలి

## -రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
## -ప్రైవేటు కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి
## -కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు
## -ఖమ్మం నగరంలో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, (సూర్య బ్యూరో):





ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 195.00 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో 200.00 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ లో రెండు కోట్ల నిధులతో 12 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో కోటి 30 లక్షలకు డ్రైయిన్, కొన్ని రోడ్ల పనులు చేపట్టామని, అవి నేడు చివరి దశకు చేరుకున్నాయని మంత్రి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేసుకున్నామని, టెండర్ పూర్తి చేశామని, త్వరలో ఆ పనులు పూర్తవుతాయని, వాటితో పాటు కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.నేడు శంకుస్థాపన చేసుకున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో 2 నెలల కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని మంత్రి ఆదేశించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వం తీసుకొని అర్హులైన పేదలకు పంచడం జరుగుతుందని అన్నారు. దేవాదాయ, రెవెన్యూ భూములకు సంబంధించి ఎవరు పొజిషన్ లో ఉన్నా యుద్ధప్రాతిపదికన రిటర్న్ తీసుకోవాలని మంత్రి రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశించారు.అనంతరం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన జలగం నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలని, కరుణగిరి ప్రాంతాలలో మంత్రి మోటార్ సైకిల్ పై వీధి వీధి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటామని, వరదల వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరికి పరిహారం అందజేస్తామని, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని అన్నారు. అధికారులు ముంపు ప్రాంతాల్లోనే సహాయక కేంద్రం, మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి అందజేస్తామన్నారు. ముంపు వల్ల అపరిశుభ్రమైన ప్రదేశాలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అధికారులు మరోమారు సందర్శించి, నష్టపోయిన ప్రతిఒక్కరికి న్యాయం చేస్తారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, మునిసిపల్ డిఇ ధరణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లు

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
## -మద్దతు ధరపై చివరి గింజ వరకు పెసర్లను కొనుగోలు చేయాలి
## -టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, (సూర్య బ్యూరో):

గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం, హైదరాబాద్ శాఖ సహకారంతో 100 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, కాటమయ్య రక్షక కిట్ ను గీత కార్మికులకు తమ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్ల పైకి ఎక్కే గీత కార్మికులందరిని గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని మంత్రి అన్నారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా, లేదా చూడాలని, అలాగే ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలు మొదలగు అంశాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా వివరించాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం నగరంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులు మొదలగు వివరాలను మంత్రి ఆరా తీశారు. వైన్ షాప్ పర్మిట్ రూమ్, బార్ లను రెగ్యులర్ గా చెక్ చేయాలని, దేవాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రుల వద్ద మద్యం దుకాణాలు ఉండకుండా చూడాలని, మద్యం దుకాణాల వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగవదని మంత్రి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.కాటమయ్య రక్షక కవచం కిట్ల వినియోగం తీరుపై మంత్రి గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

**-మార్కెట్ యార్డు పరిశీలన**

ఖమ్మం మార్కెట్ యార్డు లోని పెసర్ల కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. రైతులకు లాభం కలగాలనే ఉద్దేశంతో మద్దతు ధరపై పెసర్లు కొనుగోలు చేస్తున్నామని, క్వింటాల్ పెసర్లకు ప్రభుత్వం 8682 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. మార్కెట్ యార్డులో పెసర్ల కొనుగోలు పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, ఖమ్మం మార్కెట్ యార్డులలో 2 పెసర్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 391 మంది రైతుల నుంచి 4292 క్వింటాళ్ల పెసర్లు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ తెలుపగా, రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు పెసర్లను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు.అనంతరం మంత్రి ఇటీవల వరదతో దెబ్బతిన్న ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. చేపడుతున్న పనుల వివరాలు, ఇప్పటివరకు పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమాలత, కార్పొరేటర్ లు, ఎక్సైజ్, ఆర్ అండ్ బి., మార్కెటింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలి



**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ విద్యుత్ సరఫరాకు చర్యలు**

**-8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా 604 సైకిళ్ళ పంపిణీ**

**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం,కూసుమంచి (సూర్య బ్యూరో):**

తల్లిదండ్రులు పెట్టుకున్న ఆకాంక్షలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి రూ. 23.50 లక్షల అంచనా విలువతో చేపట్టిన జిల్లా పరిషత్ హైస్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల పట్ల ప్రజలకు ఉన్న చులకన భావం మరిపించే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పటికీ మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు విశ్వసించి కూసుమంచి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 936 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇది చాలా సంతోషమని, దీనికి కారణమైన ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు. పాఠశాలకు అవసరమైన 3 ఫేజ్ కరెంట్ రెండు మూడు రోజులలో అందించడం జరుగుతుందని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించిన విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, వారి సూచనలు తీసుకుని 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలు 604 మందికి సైకిళ్ళు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు.పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రిల్లో మినరల్ వాటర్ ప్లాంట్ లను దసరా సెలవులు లోపు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్య, వైద్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. పాఠశాల శుభ్రం చేసేందుకు కార్మికులు లేక, విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు గురవుతున్నామని హెడ్ మాస్టర్ లు తెలియజేసిన సమస్యను క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని, అదేవిధంగా పాఠశాలను శుభ్రం చేసేందుకు ప్రతినెల విద్యార్థుల సంఖ్య అనుగుణంగా నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ విద్య కోసం టెక్నికల్ బృందం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని, క్రీడలను సైతం తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, త్వరలో జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలు మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షతో పాఠశాలలకు తల్లిదండ్రులు పంపుతున్నారని, వారి ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత పిల్లలకు ఉంటుందని, మనం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కష్టపడి చదువుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. చెడు అలవాట్లకు విద్యార్థులు బానిస కాకుండా దూరంగా ఉండాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో 5 రకాలుగా విద్య పై దృష్టి పెడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యేలా విద్యా బోధన, ఉపాధ్యాయుల హాజరుపై ప్రతి రోజూ పర్యవేక్షణ, జవాబుదారీతనంతో పేరెంట్, టీచర్స్ మీటింగ్, స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ ప్రైవేట్ కంటే మెరుగ్గా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు. వంద శాతం 10వ తరగతి పరీక్ష ఫలితాలు సాధన దిశగా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం 8 నుండి 10వ తరగతి చదువుతున్న కూసుమంచి మండలానికి చెందిన 102 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, పాఠశాల హెచ్ఎం వీరస్వామి, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కళాశాలగా కూసుమంచి జూనియర్ కళాశాలను తీర్చిదిద్దాలి

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-రూ.10 లక్షలతో రెనోవేషన్ పనులు చేపట్టిన భవనంలో జూనియర్ కళాశాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం/కూసుమంచి(సూర్య బ్యూరో):**

ఉత్తమ కళాశాలగా కూసుమంచి జూనియర్ కళాశాలను తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ్ బాబు లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి జూనియర్ కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కూసుమంచి మండలం పరిసర గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ చిరకాల కోరికను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేశామని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా డ్వాక్రా మహిళలను కమిటీలుగా వేసి 637 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు సరి చేశామని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభించిన రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించామని అన్నారు.పేదవాడి వైద్యం కోసం ఎన్ని వేల కోట్ల ఖర్చు వచ్చిన వెనకడుగు వేయడం లేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామని తెలిపారు. కళాశాలలో ఇప్పటికే 50 మంది చేరారని, మరో 15 రోజులలో ఈ సంఖ్య 150 వరకు చేరుతుందని ఆశిస్తున్నట్లు అధికారులు తెలిపారని, చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమయం ఉన్నప్పుడల్లా కళాశాలకు వస్తానని, రాబోయే 2 సంవత్సరాలలో ఖమ్మం జిల్లాలోనే ప్రైవేట్ సెక్టార్ కు ధీటుగా ఉత్తమ జూనియర్ కళాశాలగా కూసుమంచి కళాశాలను తీర్చిదిద్దడంలో సిబ్బంది పనిచేయాలని మంత్రి కోరారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం తరపున కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,విద్య, వైద్యంపై మంత్రి ఆదేశాలతో జిల్లాలో ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో 4 నుంచి 6వ తరగతి చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇంగ్లీష్ ల్యాబ్ ల ద్వారా విద్యార్థులకు ఆంగ్లం నేర్పడంతో పాటు వారు ఆంగ్లం మాట్లాడే విధంగా అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి బుధవారం 70 జిల్లా అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులు చివరి దశకు చేరుకున్నాయని కలెక్టర్ అన్నారు.కూసుమంచి మండలంలో జూనియర్ కళాశాల ప్రారంభించడం సంతోషంగా ఉందని, 400 విద్యార్థులకు అనుగుణంగా ఈ కళాశాల నిర్మించామని, ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన లక్ష్యం మేరకు విద్యార్థుల సంఖ్య వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేటు పాఠశాలల్లో టీసీ తీసుకున్న విద్యార్థులతో సంప్రదిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అనంతరం మంత్రి, కళాశాలలో చదివే విద్యార్థినులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని సాతాని గూడెం గ్రామంలో అదే గ్రామానికి చెందిన మహిళా ఆదివారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి, గ్రామానికి చెందిన కొండమీది సుగుణమ్మ (59) తన ఇంటి అవసరాల కోసం కిరాణం దుకాణం వద్దకు వెళ్లి సరుకులు తీసుకొని వస్తుండగా మార్గమధ్యంలో ఎడమ కాలు చిటికెన వేలుకు పాము కాటు వేసింది. ఆమె కేకలు వేయగా సమీపంలోని ఉన్న స్థానికులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వఆసుపత్రి కి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు ప్రభుత్వ వైద్యులు గుర్తించారు. ఇట్టి విషయాన్ని మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణకు 100 రోజుల సమయం**

**-నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నూతన డిజైన్ రూపకల్పన**

**-ఖమ్మం నగర ఓఆర్ఆర్ కు అవసరమైన సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు**

**-అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఉమ్మడి ఖమ్మం**

**-వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు, ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణంపై మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల**




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు, ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణం అంశంపై, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కుంభవృష్టి వరదల కారణంగా ఖమ్మం జిల్లా తీవ్రంగా దెబ్బతిందని , జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు చేపట్టి సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడంలో అధికారులు సఫలీకృతుల య్యారని, విద్యుత్తు, త్రాగునీటి సరఫరా మొదలగు వసతులను వేగవంతంగా పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. వరదల కారణంగా ప్రకాష్ నగర్ బ్రిడ్జి యధాస్థితి కోల్పోయి పక్కకు జరిగిందని , పిల్లర్లకు ఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్లాబ్ పక్కకు జరిగిందని, రోడ్లు భవనాల శాఖ మంత్రితో మాట్లాడి వైజాగ్ కు చెందిన నిపుణుల కమిటీతో పరిశీలన జరిపామని, బ్రిడ్జిలో మొత్తం 24 స్పాన్ లలో 9 పక్కకు జరిగాయని, హై లెవెల్ కమిటీ సమావేశంలో ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్లకు అప్పగించామని, దీని పునరుద్ధరణకు మరో 100 రోజుల సమయం పడుతుందని మంత్రి తెలిపారు.



గతంలో ఎప్పుడు మున్నేరు నది చరిత్రలో 42 అడుగులు వరద వచ్చినా రికార్డు లేదని, దీనికి అనుగుణంగా నిపుణుల కమిటీ ఇచ్చే రిటైనింగ్ వాల్ రీ డిజైనింగ్ చేయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలోకి వచ్చిన డ్రైయిన్ నీరు మళ్లీ నదిలోకి ఎలా వెళ్లాలి అనేది సర్వే చేస్తున్నామని అన్నారు. వెయ్యి కోట్లకు పైగా నిధులతో ఖమ్మం కోదాడ 31 కిలోమీటర్ ల జాతీయ రహదారి పూర్తి చేసామని, అదే విధంగా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ఉగాది వరకు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, అమరావతి జాతీయ రహదారి, సూర్యాపేట, ఖమ్మం, రాజమండ్రి జాతీయ రోడ్ల మధ్యలో 6 కిలో మీటర్ల మిగులుతుందని, దీనిని కూడా 120 కోట్లు మంజూరు చేసి జాతీయ రహదారి అమరావతి రోడ్డుకు కలుపుతున్నామని, దీనితో ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఖమ్మం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు ప్రజలు సహకరించాలని, పనులు పూర్తయ్యే వరకు బ్రిడ్జిపై ఎవ్వరిని అనుమతించమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలోనే 750 కోట్ల నష్టం జరిగిందని, వీటిని తాత్కాలికంగా పునరుద్దించేందుకు 25 కోట్లు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఖమ్మం ఆవిర్భవిస్తుందని మంత్రి పేర్కొన్నారు. లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, 3 సంవత్సరాల తరువాత మంచి ఆదాయం వస్తుం దని, 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం తరపున భారీ స్థాయిలో సబ్సిడీ లభిస్తుందని, వీటిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో జరిగిన ఆక్రమణల తొలగింపుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులేని రైతులకు రుణమాఫీ పథకం అమలు చేసేందుకు రైతు కుటుంబాల నిర్ధారణ సర్వే చేపట్టామని, దీని ప్రకారం అర్హులకు రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు షెడ్యూల్ ఇస్తామని అన్నారు. వరద నష్టం క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి సహాయం అందలేదని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. నదీ బేసిన్ పక్కన ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్బన్ లో అధికంగా ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశానని మంత్రి తెలిపారు. అనంతరం పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు మంత్రి సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఆర్ ను బి సిఇ మోహన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

**-.రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**





చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలం హట్యాతండాలో పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 150 మీటర్ల క్రింద పెద్ద గండి పడిందని యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చామని, క్రింద ఉన్న యూటి వాల్ నీటిలో ఉండటం వల్ల డ్యామేజ్ కావడం, దీనిని అధికారులు గ్రహించలేని కారణంగా నీటి విడుదల చేస్తే యూటి కూలిపోవడం జరిగిందని అన్నారు. ఈ కారణాల వల్ల దిగువున ఉన్న రైతులకు సాగునీటి సరఫరా రెండు మూడు రోజులు ఆలస్యమైందని, యుద్ధ ప్రాతిపదికన గత 2 రోజుల నుంచి అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి మరమ్మతు పనులు చేశారని మంత్రి తెలిపారు. మంగళవారం ఉదయం 500 క్యూసెక్కుల నుంచి మొదలు పెట్టి పెంచుకుంటూ మధ్యాహ్నం 1500 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నామని అన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పూర్తి స్థాయిలో 3200 క్యూసెక్కుల నీటి విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు. దేవుడి దయ వల్ల కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు పడ్డాయని, 2 పంటలకు సరిపడా సాగునీరు ప్రాజెక్టులలో ఉందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో 2 పంటలకు నీళ్లు విడుదల చేస్తుందని అన్నారు. వరదల వల్ల వచ్చిన ఉపద్రవంతో ఆశించిన దాని కంటే రెండు, మూడు రోజులు సాగునీరు అందించడం ఆలస్యమైందని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, ఇఇ లు వెంకటేశ్వర రావు, అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథమే ఎన్.ఎస్.ఎస్ ప్రధానోద్ధేశ్యం

**- ప్రభుత్వ డిగ్రీ కళశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు**

**- డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ ఎం. రవీంద్రారెడ్డి**




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన సమాజానికి సేవ చేయడంలోనే జీవితానికి స్వార్థకత ఉంటుందని.. సేవా దృక్పథమే ఎన్ఎస్ఎస్ ప్రధానోద్ధేశ్యమని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఎం. రవీంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి దేశానికి ఇంకా ఎన్నో సేవలు చేయాలని, మంచిగా చదువుకుంటూనే సామాజిక కార్యక్రమాల్లో మరిన్ని సేవలు అందించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.సుజాత మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ చరిత్ర ఆవిర్భావం, ఎన్ఎస్ఎస్ లో విద్యార్థుల పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జి.అరుణ వైస్ ప్రిన్సిపల్, డాక్టర్ ఎస్ ఇందిరా, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులుపాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోండి...

## -సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ సొసైటీ చింతకాని మండల అధ్యక్షులుగా బొడ్డు అశోక్......



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

చింతకాని మండలం సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ సొసైటీ మండల అధ్యక్షులుగా చింతకాని మండలం బొప్పారం గ్రామంకి చెందిన బొడ్డు అశోక్ ను ఖమ్మం జిల్లా అధ్యక్షులు గూగులోత్ బావ్ సింగ్ నియమించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఇచ్చినటు వంటి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి సమాచారాన్ని అవసరమైన వారికి ఇచ్చేందుకు సహాయపడతానని తెలిపారు అలాగే సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని చెప్పారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్-డే



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ డేను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాటాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు అందరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజంలో భాగస్వాములు కావాలని అన్నారు. డాక్టర్ బొంద్యాల మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లో జాయిన్ కావడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామలాదేవి మాట్లాడుతూ నాట్ మీ బట్ యు అనే అనేటువంటి ఎన్ఎస్ఎస్ లక్ష్యాన్ని తెలియజేశారు . ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామకుమార స్వామి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లో చేరడం వల్ల విద్యార్థులకు క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత అలవడు తుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా వ్యాసరచన వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ అండ్ పార్టీ ఖమ్మం నల్గొండ ఇన్చార్జిగా నకిరేకంటి సంజీవరావు నియామకం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా కేంద్ర న్యాయశాఖ మంత్రి అత్వాలే ఆదేశాల మేరకు వరంగల్ మీటింగ్ లో నకరికంటి సంజీవరావు ను ఖమ్మం నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా తెలంగాణ రాష్ట్ర ఆర్ పి ఐ పార్టీ అధ్యక్షులు పసుల రవీందర్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా నకిరేకంటి సంజీవరావు మాట్లాడుతూ,ఎంతో నమ్మకం ఉంచి నన్ను ఖమ్మం నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సామాజిక వర్గాలు చట్టసభల్లో ప్రవేశించినప్పుడే భారత రాజ్యాంగం అమలుకు పునాది అని అన్నారు. ఖమ్మం నల్లగొండ జిల్లా ఇన్చార్జిలను మండలాల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులను నియమించి పల్లె పల్లె రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీని బలోపేతంచేయాలని కోరారు. రానున్న రోజు ల్లో తెలంగాణ గడ్డమీద ఆర్.పి. ఐ పార్టీ జెండా ఎగురవేయాలని అందుకు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కార్యకర్త నిబద్ధతతోపని చేయాలని కోరారు.

# జెమిలి ఎన్నికల విధానం విరమించుకోవాలి - సీపీఎం

## - జెమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**




జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠల్ రావు అన్నారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ చలమాల సూర్యనారాయణ భవనంలో మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన సిపిఎం మండల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జమిలి ఎన్నికల అనే నినాదం భారతదేశ ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు ఉండదని విమర్శించారు. ఈ ఎన్నికల విధానం ఆలోచన విధానాన్ని తక్షణమే విరమించుకోవాలనిడిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ స్ఫూర్తి, సమైక్య రాష్ట్రాల స్ఫూర్తి కి, జమిలి ఎన్నికల్లో పూర్తి వ్యతిరేకమని, నియంతృత్వ పాలనకు బీజాలు వేయటానికి జమిలి ఎన్నికల విధానాన్ని బిజెపి తీసుకొస్తుందని అన్నారు. రాష్ట్రాల హక్కులు కాలరాస్తూ ప్రజాస్వామ్యొక్క విలువలకు తిలువదకాలు ఇస్తుందని, కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని అన్నారు. దేశ సార్వభౌమాధికారాన్ని లౌకిక తత్వాన్ని, రాజకీయ వ్యవస్థను నిర్వీర్యం చేసి, నియంతృత్వ పాలన చేయాలని బిజెపి ఉవిల్లూరుతుందని ఆయన అన్నారు. ఎన్నికలలో పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం వాటిని పక్కదారి పట్టిస్తుందని, తక్షణమే వారు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో నినాదాలను అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గాయం తిరపతి రావు, నల్లమల్ల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు, మిట్టపల్లి నాగమణి, సండే సత్యం,తడికమళ్ళ చిరంజీవి, తేళ్లూరి ఆంజనేయులు, బెజవాడ శేషు సాయి, మరకాల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - మందిర నిర్మాణాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి

## - క్రైస్తవ సమాజానికి ఏఐసిసి నిరంతరం అండగా ఉంటుంది

## - అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ యెనోష్ కుమార్

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 24 :**



క్రైస్తవ సేవకులు ప్రజలు ఐక్యంగా ఉండడం ద్వారా క్రైస్తవ సమాజానికి మేలు జరుగుతుందని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలో పల్లెవాడ గ్రామంలో మంగళవారం బేతేల్ బాప్టిస్ట్ చర్చి నందు ఏఐసీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన సేవకుల సహవాస కూడిక జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి దర్నసి బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ ప్రజల సంక్షేమం కోసం క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దీని ద్వారా అందించే సంక్షేమ పథకాలు పొందుకునేందుకు క్రైస్తవులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలని కోరారు. ప్రభుత్వం క్రైస్తవ సంక్షేమము పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని కోరారు. క్రైస్తవులకు మందిర నిర్మాణాలకు ప్రహరీ గోడల మరమ్మతులకు ఆర్థిక సహాయం చేయాలని, కమ్యూనిటీ భవనం, స్మశానవాటికలకు స్థలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. క్రైస్తవ సమాజం పట్ల ఏఐసీసీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.

**మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

మండల అధ్యక్షులుగా రెవ మోదుగు ఒనేసీము, ఉపాధ్యక్షులు బ్రదర్ పి రామారావు, ప్రధాన కార్యదర్శి పాస్టర్ కె జాన్ బిల్ మోరి, సహాయ కార్యదర్శి పాస్టర్ జె రవి, కోశాధికారి పాస్టర్ ఆర్ మోషే, కార్యవర్గ సభ్యులు బ్రదర్ కె కోర్నేలీ, బ్రదర్ ఏ సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్ రాజు,నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కెనడి రాజు ,బ్రదర్ తెళ్లురి సంజీవరావు, పాస్టర్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపకులు జయరాజు, సత్తుపల్లి అధ్యక్షులు నిరీక్షణ రావు,పరం జ్యోతి,సుందర రాజు,జీవన్ పలువురు సేవకులు పాల్గొన్నారు.

# కులాంతర ప్రేమ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన తేలు నారాయణ – విజయ కుమారి (లేటు )దంపతుల ఏకైక కుమారుడు పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులపాడు గ్రామానికి చెందిన పూల ప్రభాకర్ – పెంటమ్మ ల ఏకైక కుమార్తె పూల సోనీ ల ప్రేమ వివాహం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాలలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పార్టీ పెద్దలు, బంధువులు, శ్రేయోభిలాషుల మధ్య నిరాడంబరంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని ప్రేమ వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులను అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, రాబోయే రోజులలో కుల, మతాంతర వివాహాలే ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నదని, యువతీ యువకులు ప్రగతిశీల సమాజాన్ని, అభ్యుదయ మార్గాన్ని, సమ సమాజ నిర్మాణాన్ని కోరుకుంటున్నారని, దీనివలన వరకట్న వేధింపు సమస్యలు, ఆత్మహత్యలు పూర్తిస్థాయిలో తగ్గే అవకాశం ఉందని ప్రేమ వివాహం చేసుకున్న జంటను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కే పతే మొహమ్మద్, జిల్లా సిపిఐ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, ఇమ్మడి రామనాథం, అంబడిపూడి సత్యం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సిరిపురపు రవి, మరియు స్నేహితులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# చెరువు రెగ్యులేటర్ షట్టర్లుకు మరమ్మతులు

## -లీకులు కాకుండా శరవేగంగా పనులు ప్రారంభించిన అధికారులు





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల పరిధి లోని చెరువుమాధారం చెరువు నుంచి ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా కు చెరువు నుంచి దేవినేని వెంకటరమణ కెనాల్ కు నీటిని పంపించేందుకు ఏర్పాటు చేసిన రెగ్యులేటర్ షట్టర్లు మరమ్మతులు చేపట్టారు. మంగళవారం ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు,ఏఈ తాళ్లూరి నరేష్ లు దగ్గర ఉండి పనులు చేయిస్తున్నారు.ప్రత్యేక మెకానిక్లను రప్పించి యుద్ధప్రాతిపధికన పనులు చేయాలని ఆదేశించారు. రెగ్యులేటర్ ద్వారా చెరువు నీరంతా వృధాగా కిందకు పోతుండటంతో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం, ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కురిసిన వర్షాలకు, వరదల వలన చెరువు నిండు కుండలా ఉంది.ఆ చెరువు నీటిని కాపాడేందుకు శరవేగంగా పనులు చేపట్టారు.చుక్క నీరు కిందకు వృధా గా పోకుండా చర్యలు చేపట్టారు.చెరువు ఆయకట్టుకు ధీరవత్ రాధాకృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి సేవలు అందించిన

## -బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘన సన్మానం



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పని చేసిన పంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత బదిలీ పై వెళ్లిన సందర్భంగా మంగళవారం తిరుమలాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది తో ఆమె చేసిన సేవలను కొనియాడారు. గ్రామ ప్రత్యేక అధికారి సీతారామరెడ్డి తో పాటు మాజీ సర్పంచ్ కొండబాల వెంకన్న శాలువా తో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ , కొండబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామానికి నాలుగున్నర సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా నిస్వార్ధంగా, నిజాయితీగా, ఎంతో గొప్ప సేవలు అందించిన ఎన లేని సేవలు అందించిన కార్యదర్శి కి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆనాడు మాజీ సర్పంచ్ అయినటువంటి మా నాన్నగారు కీర్తిశేషులు కొండ బాల రామనాథం ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల పట్టాలి ఇప్పించి నిర్మాణం చేశారని తాను సర్పంచ్ అయిన తర్వాత తిరుమలాయపాలెం గ్రామపంచాయతీలో పేదలకు 133 ప్లాట్లు ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత బదిలీపై వెళ్తున్న సన్మాన గ్రహీత కార్యదర్శి బానోత్ సునీత మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచి పచ్చిపాల మల్సూర్ చుంచు రాము జక్కుల రాజేష్ గొలుసు ఉపేందర్ కొమ్ము వీరబాబు రాగులు చిరంజీవి కొండలు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి నాగప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వరద బాధిత విద్యార్థులకు అండగా ఏఐఎస్ఎఫ్

## -ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు పోటు
## -ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణి
## -వరద బాధిత విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదముప్పు ప్రాంతాల్లో సర్వం కోల్పోయిన విద్యార్థులకు ప్రభుత్వం తగు న్యాయం చేయాలనీ ఈ వరదల తాకిడికి విద్యార్థులు బుక్స్ బ్యాగ్స్ సర్టిఫికెట్స్ కొట్టుకు పోయాయనిఈ వరదలు విపత్తుపై స్పందించిన ఏ ఐ ఎస్ ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి మున్నేరు వరద బాధిత విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు పోటు ప్రసాద్ మాట్లాడుతూ,దేశంలో జరిగిన ప్రకృతి- విపత్తు సమయాల్లో ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ బాధితులకు అండగా నిలిచిందన్నారు. పోరాటాలు ఉద్యమాలు తోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మున్నేరు వాగు వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. వరద బాధిత విద్యార్థుల కు ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ అండగానే ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ విపత్తు సంభవి ంచిందని కొన్ని వేల కుటుంబాలు సర్వం కోల్పోయి వీధిన పడ్డాయని వారందరినీ మానవత దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం వరద బాధిత విద్యార్థుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వరద బాధిత ప్రాంతాలలో విద్యార్థులకు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ ఇవ్వటంతో పాటు, వరద బాధిత విద్యార్థి కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పోటు పూర్ణచంద్రరావు. ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ. జిల్లా సహాయ కార్యదర్శిలు శివ నాయక్ వంశీ. జిల్లా నాయకులు రాకేష్ ప్రతా ప్ గోపి రోహిత్ హరికృష్ణ పాల్గొన్నారు..

# 26వ డివిజన్‌లో బి.జే.పి సభ్యత్వ కార్యక్రమం

## -బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఖమ్మం నగరంలోని 26వ డివిజన్ లో, విస్తృతంగా పర్యటించి, ప్రజలను కలిసి, గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ పనితనం చూసి, దేశ భవిష్యత్తు కోసం, అవినీతి మచ్చలేని, రాజకీయ పార్టీ అయిన బిజెపిలో చేరాలని, ప్రజలను కోరారు.ఈ సందర్భంగా పార్లమెంటరీ నాయకులు, తాండ్ర వినోద రావు మాట్లాడుతూ, ప్రజలు, యువత, మహిళలు, భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారని వారి అభిప్రాయము తెలియజేస్తూ బిజెపిలో సభ్యత్వం తీసుకొనడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ పాలనలో ఒక రూపాయి అవినీతి లేకుండా, ప్రజా రంజకంగా పాలన సాగుతుందని, దేశ విదేశాలలో, ఆదరణ ఉన్న నాయకుడు మన నరేంద్ర మోడీ అని, భారతదేశానికి ప్రధాని కావడం వల్ల, దేశ విదేశాలలో భారత ఖ్యాతిని చాటుతున్న నరేంద్ర మోడీ ఆదర్శవంతుడు అని అన్నారు.ప్రపంచ దేశాలు కూడా ఆయనను కీర్తిస్తున్నాయని, ప్రపంచంలో అత్యధిక సభ్యత్వముగల పార్టీలో సభ్యులుగా చేరాలని, ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. ఈ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో, భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు రుద్ర ప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, నాయకులు ఆకుల మురళి, తదితరులతోపాటు, స్థానికులు సభ్యత్వం సేకరించారు.

# పాతర్లపాడు తిప్పారెడ్డిగూడెం గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరం

## - పాతర్లపాడు సబ్ సెంటర్ ఏఎన్ఎం రచ్చ సీత




తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్లపాడు తిప్పా రెడ్డి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశానుసారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విస్తృతంగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని ఔషధాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా హెల్త్ సబ్ సెంటర్ ఏఎన్ఎం రచ్చ సీత మాట్లాడుతూ గ్రామ ప్రజలు బిపి, షుగర్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని కోరారు. అలాగే బిపి షుగర్ ఉన్నవారు ప్రతి నెల మందులు తీసుకుని టైం ప్రకారం తప్పకుండా వాడాలని చెప్పారు. పరిసర ప్రాంతాలు,ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించి నట్లయితే వ్యాధులకు దూరంగా ఉంటారని ఆమె తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు, కాయకూరల ఆహారం తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సీతా అనిత ఎం ఎల్ హెచ్ పి ఓ నాగవేణి ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంటను కాపాడేందుకు రైతులు అపార భగీరథ యత్నం

**- చెన్నూరు వాగులు ట్రక్కు యంత్రంతో వరి పైరుకు సాగునీరు తోడుస్తున్న దృశ్యం**





కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 24 : సాగర్ కాల్వ పై గండ్ల ప్రభావంతో గత 20 రోజులుగా సాగునీరు నిలిచి నందున సాగునీటి ఎద్దడితో ఎండిపోతున్న వరి పైరును కాపాడేందుకు ఈ ప్రాంత రైతులు నాన తంటాలు పడుతున్నారు మండలంలోని పలు గ్రామాల్లో సాగర్ ఆయకట్టు కింద మెరక భూముల్లో సాగు చేసిన వరి పైరు సాగునీటి ఎద్దడితో నెర్రలు ఇచ్చి ఎండిపోతుండగా వాగులు వంకలు బోర్లను ఆధారంగా చేసుకున్న రైతులు ఆయిల్ ఇంజన్లు విద్యుత్ మోటార్ల సహాయంతో సాగునీరు అందించేందుకు పాట్లు పడుతుండగా మరి కొంత మంది రైతులు వాగులు వద్ద ట్రాక్టర్ ఇంజన్ (ట్రాక్టర్ పుల్లి) ను వినియోగించి వరి పైరు కు నీరు అందిస్తున్నారు ఇలా మండల పరిధిలోని లింగాల చెన్నూరు పెద్ద కోరుకొండి దారుక బంజరు గ్రామాల్లో వాగులు, వంకల ఆధారంగా చేసుకుని పై విధంగా సాగునీరు అందించేందుకు పలువురు రైతులు అపార భగీరథ యత్నం చేస్తున్నారు పంటను కాపాడే క్రమంలో అదనంగా ఆర్థిక భారంగా మారిన రైతులు ఈ విధంగా తమ ప్రయత్నాలు సాగిస్తూ పొట్ట దసుకు వచ్చిన వరి పైరు ను కాపాడు కుంటున్నారని చెప్పవచ్చు మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి శివ అనే రైతు చెన్నూరు వాగు వద్ద సాగు చేసిన 12 ఎకరాలు వరి పైరుకు మంగళవారం ట్రాక్టర్ ఇంజన్ (పుల్లి) యంత్రం ద్వారా నానా పాట్లు పడి నీరు అందించాడు అదే బాటలో పలువురు రైతులు అపార భగీరథ యత్నంగా ఎండిపోతున్న వరి పైరును అందు బాటులో ఉన్న సాగునీటి వనరుల ఆధారంగా నీటిని తోడేస్తున్నారు.

# రైతులకు అవగాహన సదస్సు



వైరా.సూర్యమేజర్ న్యూస్::

వైరా మండల పరిధిలోని కనకగిరి సిరిపురం పుణ్య పురం లోని వరి , ప్రత్తి',మిరప', పంటలను కివికి శాస్త్రవేత్తలు మరియు మండల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వరి పంట పొట్ట దశలో ఉంది అధిక వర్షాల వలన ఎండకు తెగులు మరియు ఆకు ముడతలు తెగుళు గమనించడం జరిగింది. ఎండకు తెగులుకు కాపర్ హైడ్రాక్సైడ్ రెండు గ్రాములుం ప్లాంటమైసిన్0. 4 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఆకు ముడతలు తెగులుకు కార్పఫ్ మైక్రో క్లోరైడ్ రెండు గ్రాములు లీటరు నీటి కలిపి పిచికారి చేయాలి. ప్రత్తి కాపు దశలో ఉంది ఇందులో పిండి నల్లి మరియు రాయకుల్లు తెగుళ్ల. గమనించడం జరిగింది. పిండి నల్లికి వసిఫిట్ రెండు గ్రాములు లేదా ప్రొఫెనోపాస్3 మి. ల్లి. లీటరు నీటికి కలిపి పిచికారిచేయాలి. మిరప లో కాండం కుళ్ళు గమనించడం జరిగింది. దీని నివారణకు తయోఫా సెట్ మీ ఫైల్1.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. కె వి కే శాస్త్రవేత్తలు డాక్టర్ ఝాన్సీ సునీత శ్రీమతి ఫణిశ్రీ మరియు శ్రీ ఎం ముఖేష్ వ్యవసాయ శాఖ అధికారులు శ్రీమతి టి కరుణశ్రీ ఏ డి ఏ వైరా మంజుఖాన్. ఎం ఏ ఓ వైరా మరియు ఏ ఈ ఓ లతో కలిసి పర్యటించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.

# డంపింగ్ యార్డ్‌పై జిల్లా మంత్రులు స్పందించాలి

**–అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా డంపింగ్ యార్డ్ తరలిస్తామని ఇచ్చిన హామీను అమలు పరచాలి, – వై విక్రమ్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

:ఖమ్మం నగరంలో నడి సెంటర్ లో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా వున్న రాపర్తి నగర్ డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించడానికి ఖమ్మం, పాలేరు మంత్రులు వేగంగా స్పందించాలి అని సి.పి.ఎం.పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. సి.పి.ఎం.పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కార్పొరేషన్ అధికారి ఎన్. శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా డంపింగ్ యార్డ్ తరలిస్తామని హామీ ఇచ్చిన మంత్రులు అందుకు తగిన చొరవ చూపించి ప్రజలు అనారోగ్యం గురి కాకుండా చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రాపర్తి నగర్, దానవాయిగూడెం ఏరియా 30 వేల ప్రజలు డంపింగ్ యార్డ్ దుర్వాసన ఫలితంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే చలి కాలంలో డంపింగ్ యార్డ్ పొగ ఫలితంగా ఉపిరితిత్తులోకి కాల్చిన చెత్త పొగ పీల్చడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. గతంలో చాలా సందర్భాల్లో పలువురు హాస్పిటల్ కు వెళ్లి చికిత్స తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై శాస్త్రీయంగా పరిశీలన చేసి నగరానికి దూరంగా డంపింగ్ యార్డ్ మార్చాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చెత్త తరలింపుకు ట్రాక్టర్ లకు డీజిల్ ఛార్జీలు పెంచి నగరానికి దూరంగా డంపింగ్ యార్డ్ మార్చాలని డిమాండ్ చేశారు. ప్రతి సందర్భంలోనూ వివిధ పార్టీలు ఆందోళన చేసే తరుణంలో అధికారులు రావడం హామీలు ఇవ్వడం తప్ప ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం చేయడం లేదు అని ఆరోపించారు. డంపింగ్ యార్డ్ ఖమ్మం, పాలేరు డివిజన్ పరిధిలో వుంది అని వెంటనే ఇద్దరు మంత్రులు సమన్వయంతో ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే కాలంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వై విక్రమ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు సి. హెచ్ భద్రం , పగడాల నాగేశ్వరరావు, కోయ రమేష్, నాగరాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి

**–ఐసిడిఎస్ ఏసీడీపీవో ఉదయశ్రీ**
**–పోషక ఆహార పదార్థాలపై అవగాహన**
**–ఘనంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు**
**–పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసాలు**





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ ఏసీడీపీవో ఉదయశ్రీ సూచించారు. మంగళవారం తిరుమ లాయపాలెం మండలం బచ్చోడు గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో కాకరవాయి, సుబ్లెడ్ సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో పోషకాహార మహోత్సవాలను నిర్వహించి పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. సామూహిక సీమాంతాలు,పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఉదయశ్రీ మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు పోషక విలువ లు గల ఆహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. పాలు, గుడ్డు ఆకు కూరలు, పప్పు దినుసులు వం టి ఆహార పదార్థాలను తీసుకుంటే తల్లిబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. నవ మాసాలు మోసిన బిడ్డను కనిపించడంలో తల్లిపాల ప్రాముఖ్యత చాలా కీలకమైనది అలాగే తల్లిపాలలో మహోత్తరశక్తి ఉంటుంది పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు తాగించడం చాలా అవసరం పిల్లల సమగ్రమైన అభివృద్ధికి తల్లిపాలు చాలా అవసరం బిడ్డకు పోషకాహారాన్ని ఇవ్వడం మాత్రమే కాదు తల్లి బిడ్డల బాంధవ్యాన్ని పెంచుతుంది పసివయసులో తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా మొదటి టీకా గా తల్లి పాలు పనిచేస్తాయి నవజాత శిశువులకు తల్లిపాలు అనేక రకాల సాధారణ వ్యాధుల నుంచి రక్షించే రోగనిధుల శక్తి అందించడంలో తల్లిపాలు ముఖ్యపాత్ర వహిస్తాయి తల్లిపాలులోనే పోషకాలు యాంటీ బాడీ పిల్లల్ని అనారోగ్యాలు ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతాయి బలోపేతం చేయటం ప్రసవానంతరం బాలింతలు వేగంగా రొమ్ము అండాశయం క్యాన్సర్ ప్రమా దాన్ని తగ్గించడంలో తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయి అని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సుబ్లేడ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర, మాధవి,సుబ్లేడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లుమంజుల, సుహాసిని, సరిక,గాయత్రి,పుష్ప, సునీత, కాకరవాయి,సుబ్లేడు, సెక్టార్ల అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్స్, గ్రామస్తులు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# వైరాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు



**వైరా.సూర్యమేజర్ న్యూస్::–**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ శాంతినగర్ (ఇందిరానగర్) ఎస్సీ కాలనీ నందు జై భీమ్ యువసేన యూత్ ఆధ్వర్యంలోని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహం ఏర్పాటు చేసిన వారిలో అందరూ కూడా రోజువారి కూలీ ఉండడమే విశేషంగా చెప్పవచ్చు. సందర్భంగా జై భీమ్ యువసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టడం చాలా ఆనందంగా ఉందని. ఆనాడు అంబేద్కర్ చదువు ఉండకపోయి రాజ్యాంగం రాలేకపోయి ఉంటే మా నోటికి ముంత నడుముకి చీపిరి వచ్చేదని వారు పేర్కొన్నారు. బడి బయట ఉండి చదువుకొని బడుగు బలహీన వర్గాల జీవితాలల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అని వారు వెల్లడించారు. జై భీమ్ యువసేన యూత్ సభ్యులందరూ కూడా అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తామని అతను ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని యూత్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పమ్మి దాసు,కరిశ్ రమేష్, కాకాటి నరసింహారావు, కుక్కల నాగభూషణం, చలపతి, దానియేలు, కృష్ణ, సాయి, కాంతారావు, నరేష్, సైదులు,కాకాటి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్వో సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్24) గుండ పోటుతో మృతి చెందిన పాల్వంచ ఫారెస్టు డీఆర్వో చందావత్ సురేష్ కుటుంబాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ లు మంగళవారం పరామర్శించారు. ఖమ్మంలోని సురేష్ స్వగ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన ఎక్స్‌గ్రేషియా అందేలా చూస్తానన్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు బానోత్ రామ్మూర్తి, మేదరి వీర ప్రతాఫ్ (టోనీ) తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువును కాపాడండి ..మంత్రి పొంగులేటి కలిసిన మత్స్య శాఖ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్24)మండల కేంద్రంలోని పెద్ద చెరువు అలుగు కబ్జా చేసిన వారిని తొలగించి చెరువు అలుగు పారకాన్ని పునురుద్దరించాలని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారిని కారేపల్లి మత్స్య శాఖ కమిటీ కోరింది.స్పందించిన మంత్రి తప్పకుండా చెరువును ఆక్రమణ వారిని తొలగించి చెరువున కాపాడతానని అన్నారు .ఈ సందర్భంగా మత్స్య శాఖ వారితో మాట్లాడుతూ...చెరువులను కాపాడాల్సిన భాధ్యత మత్స్య శాఖ తో పాటు రైతులు ప్రజలదేనని అన్నారు.చెరువు లను కాపడుకుంటేనే గొడ్డు గోధ తో పాటు పర్యావరణం చల్లగా ఉంటుందని అన్నారు.భావి తరాల కోసం అందరూ సమిష్టిగా పని చెయ్యాలని కోరారు కార్యక్రమంలో ముదిరాజు సంఘం పెద్దలతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్.సూతకాని జైపాల్.ఇమ్మడి తిరుపతిరావు.మల్లెల నాగేసరావు.యాకూబ్ టొగర శ్రీను.తురక నారాయణ. తురాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు రైతు మృతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు రైతు మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చెరువుమాధారం గ్రామ ంకు చెందిన పరిటాల లింగయ్య (57) అనే రైతు మంగళవారం తన వ్యవసాయ పొలం వద్ద కింద పడ్డ బోరు మోటారు తీగను పైకి గుంజుతుండుగా ప్రమాదవ శాత్తు షాక్ కు గురైయ్యాడు.తీగలు కర్ర కు కట్టటం వలన అవి కింద కు వాలాయి. దీంతో దానిని పైకి లాగేందుకు పని చేస్తుండుగా.. .ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో అక్కడిక్కడే మృతి చెందాడు.మృతుడుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతదేహం ను సోసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన రైతు -నిండు ప్రాణాలను వదిలాడని వాపోయాడు.ప్రభుత్వం బాధిత రైతు కుటుంబం ను ఆదుకోవాలని కోరారు..

# కమ్యూనిస్టుల పోరాటాల ఫలితమే పోడుభూములు భూక్య వీరభద్రం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కమ్యూనిస్టుల పోరాటాల ఫలితమే పొడుభూములు వచ్చాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య.వీరభద్రం నాయక్ అన్నారు.మండల పరిధిలో తుమ్మలపల్లిగ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ లో శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వీరభద్రం అధ్యక్షతన మంగళవారం జరిగింది.మహాసభకు ముందు పార్టీ జెండాను సీనియర్ నాయకులు తుమ్మలపల్లి మాజీ సర్పంచ్ కొత్త పల్లి నారాయణ ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య అతిథిగ భూక్య వీరభద్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ హాజరెయారు.ఇటీవల మృతి చెందిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి,పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారు మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు ఎప్పుడు ముందుంటారని ఉద్యమాలకు తోటాలకు లాఠీలకు భయపడరని ఈ ప్రాంతంలో పోడు సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసిన నేపథ్యంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగింది ఇంకా చాలామందికి రావలసి ఉంది వాటి కోసం కూడా సిపిఎం పార్టీ అగ్ర బాగానే ఉండి పోరాటం చేస్తుందన్నారు .అంతేకాక రైతాంగ సమస్యలు మహిళా సమస్యలు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలే మార్గమన్నారు.కేంద్రంలో బిజెపి మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. జిల్లాలో రుణమాఫీ కానీ రైతులు ఇబ్బందులు పడుతున్నారని,రెండు లక్షల పైబడి ఉన్న అప్పును చెల్లిస్తే ఋణమాపి వర్తిస్తుందన్న ప్రభుత్వం చెల్లించిన ఎంతవరకు రుణమాఫీ చేయకుండా జాప్యం చేయడం బాధాకరమని వెంటనే ఆర్వత ఉన్న ప్రతి రైతుకు రుణ విముక్తి చేయాలని,ఇటీవల వచ్చిన వరదలకి చెరువులకు పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదిగిన వెంటనే పూడ్చి సాగర్ కాలల ద్వారా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని కాపాడలన్నారు. మహాసభలో పార్టీ నిర్మాణం పై చర్చలు జరిగాయి.ఈ మహాసభలో సిపిఎం పార్టీ తుమ్మలపల్లి నూతన శాఖ కార్యదర్శిగా బొడ్డుపల్లి వీరభద్రం ను ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల కుటుంబరావు. పార్టీ మండల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు. బండారు మల్లయ్య. దుర్గం రామ లక్షలు.జుబ్బూరి వీరభద్రం బోయినపల్లి ప్రసాదు. కొలుపుల నాగమణి జోగు రమాదేవి. చింతల బసవయ్య పాల్గొన్నారు.

# మహిళల అర్ధిక బలోపేతానికి పధకాలు

## -నిర్లక్ష్యం వహించిన వీవోఏ తొలగింపు- డీఆర్‌డీఏ ఏపీడీ నూరుద్దీన్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్24)మహిళలను అర్థిక బలోపేతానికి సెర్ప్ ఆధ్వర్యంలో పధకాల రూప కల్పన జరుగుతుందని డీఆర్‌డీఏ ఏపీడీమొ హమ్మద్ నూరుద్దీన్ అన్నారు. మంగళవారం కారేపల్లి స్త్రీశక్తి భవన్‌లో జరిగిన సమీక్ష సమావేశం ఏపీఎం పిడమర్తి వెంకటేశశ్వర్లు అధ్యతన జరిగింది. ఈ సమావేశంలో ఏపీడీ మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలు వడ్డీ లేని రుణాలు అందజేస్తుందన్నారు. రుణాలు పొందిన మహిళ సభ్యులకు గ్రూపు ఇన్సూరెన్స్ క్రింద రూ.2 లక్షలు, ప్రమాద భీమాగా రూ.10 లక్షల భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు అదనపు ఉపాధిలో భాగంగా విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనులను గ్రామ సంఘాలకు అప్పగించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో గ్రామ సమాఖ్య అధ్యక్షులను పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా నియమించి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా సింగరేణి మండలంలో 900 మంది మహిళా సంఘ సభ్యులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రుణాలు తీసుకున్న ప్రతి సభ్యురాలు వివరాలను లోకేష్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. కారేపల్లి మండలం 5 గురు వీవోఏలను విధుల నుండి తొలగించినట్లు తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని సహించేది లేదన్నారు.ఈసమావేశంలో సీసీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్24)ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ(ఎం) పోరాటాలను రూపకల్పన చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం గాదెపాడు శాఖ మహాసభ భూక్య లక్ష్మన్ అధ్యక్షతన జరిగింది. ఈసభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రజల మధ్య విద్వేషాలు నింపటమే పనిగా పాలన సాగిస్తుందన్నారు. బీజేపీ పాలనలో అసమతలు విపరీతంగా పెరిగాయన్నారు. కులం, మతం పేరిట వివక్షత సాగుతుందన్నారు. రాష్ట్రాలపై పెత్తనం సాగించటావికి జమిలి ఎన్నికల పేరిట మోడీ నాటకం అడుతున్నాడన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీల అమలులో జాప్యం జరుగుతుందటం, పథకాలకు నిబంధనల పేరిట కొర్రి పెడుతుండటంతో ప్రజలలో ప్రభుత్వంపై అనుమానాలు రెకెత్తిస్తుం దన్నారు. ప్రజా సమస్య పరిష్కారానికి పోరాటాలే శరణ్యమన్నారు. ప్రజలను సమీకరించి సమస్యలపై పోరాటాలు నెరపనున్నట్లు తెలిపారు. మహాసభకు ముందు పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు వీరబోయిన వీరన్న అవిష్కరించారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ఎండీ.ఇస్మాయిల్‌ను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్, రాయల మాధవరావు, యనమగండ్ల శ్రీనివాసరావు, షేక్. సిలార్, భూక్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూరుగు గుంపులో పిడుగుపాటుకు ఇద్దరుకూలీలు మృతి..




## ఇద్దరు పరిస్థితి విషమం..

## మండలంలో రెండోసారి పిడుగు పాటు

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని జగ్గారం గ్రామపంచాయతీ పరిధిలో బూరుగుగుంపు గ్రామంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బూరుగు గుంపు గ్రామానికి చెందిన కొంతమంది కూలీలు వ్యవసాయ పనులు నిమిత్తం పొలానికి వెళ్లగా మంగళవారం మధ్యాహ్నం కురిసిన కుండపోత వర్షానికి పిడుగులు పడడంతో పొలం పనిచేస్తున్న కూలీల సమీపంలో పిడుగు పడడంతో కూలీలు అందరూ స్పృహ కోల్పోయారు. వారిని హుటాహుటిన సత్తుపల్లి ఆసుపత్రి కి తరలిస్తుండగా బూరుగు గుంపు గ్రామానికి చెందిన సున్నం అనూష (19) ,కట్టం నాగశ్రీ (23) మార్గ మధ్యలో మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. మిగతా 6గురిలో మడివి సీతమ్మ, ఊకె రత్తమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో సత్తుపల్లి నుండి ఖమ్మం తరలిస్తున్నట్లుగా గ్రామస్తుల తెలిపారు. మండలంలో ఇది రెండోసారి పిడుగు పాటుకు కూలీలు మృత్యువాత పడడం. ఈ క్రమంలోనే వర్షాలు పడేటప్పుడు జాగ్రత్తలు వహించాలని అధికారులు పదే పదే తెలిపిన నిర్లక్ష్యం వహిస్తూ ప్రాణాల మెదికి తెచ్చుకుంటూ మృత్యు వాత పడుతున్నారు.

# మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోండి

## ఈనెల 23 నుండి 28 వరకు అవకాశం

## ఎస్సై రాణా ప్రతాప్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండల ప్రజలు మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని జూలూరుపాడు ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగిన కేసుల్లో ఉన్న వ్యక్తులు రాజీ మార్గం ద్వారానే పరిష్కరించుకోవడమే మంచిదని హితవు పలికారు. రాజీ పడడంతో వ్యక్తులు, వ్యవస్థ ల విలువైన సమయం వృధా కాదని, కక్షలు, కారుణ్యాలు తగ్గుతాయని తద్వారా స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ తేదీ ఈ నెల 23 నుండి 28 తేది వరకు వరకు కొత్తగూడెం జిల్లా కోర్టులో మెగా లోక్ అదాలత్ నిర్వహించ బడుతుందని తెలిపారు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు తమకు తెలిసిన వారి పై కేసులు ఉంటే వాటిని ఇరు వర్గాలు పరస్పరం ఒక అంగీకారానికి వచ్చి పూర్తి పరిష్కారం దిశగా రాజీ కుదుర్చుకుని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా కొట్టివేయడం జరుగుతుందన్నారు. గొడవలు, ప్రమాదాలు జరిగిన, చీటింగ్ కు, భార్యభర్తల దాంపత్యం జీవితాలకు సంబంధించిన, చిన్న దొంగతనాలు ఇతర రాజీ పడదగిన కేసులు మెగా లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకుని కేసులను ముసివేసే అవకాశం ఉందన్నారు. కనుక ఈ అవకాశాన్ని కేసుల్లో ఉన్న వ్యక్తులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అందుకోసం ఫిర్యాదు దారుడు, నేరస్తుడు (రాజీ పడినవారు) తమ తమ ఆధార్ కార్డు తీసుకుని కొత్తగూడెం కోర్టుకు వచ్చి సమాచారం ఇవ్వాలన్నారు. పూర్తి సమాచారం కొరకు జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712682041, కోర్టు కానిస్టేబుల్ 9704694238,9959124768 పై నెంబర్ల ను సంప్రదించాలని ఎస్సై కోరారు.

# దళిత వర్గీకరణ జెఏసి నియోజకవర్గ కన్వీనర్‌గా బొజ్జా రమేష్ ఎన్నిక




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో మంగళవారం ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నియోజకవర్గ స్థాయి సమావేశం ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి జిల్లా చైర్మన్ పూల రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడడానికి జిల్లా లోని అన్ని నియోజకవర్గలలో మాలలను చైతన్యం చేసే దిశగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జేఏసీ కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. క్రమంలోనే అశ్వరావుపేట నియోజకవర్గ కమిటీని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. నియోజకవర్గ వర్గీకరణ జేఏసీ కన్వీనర్ గా బొజ్జా రమేష్, కో కన్వీనర్ గా దాసరి రామారావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ బొజ్జా రమేష్ మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బలోపేతానికి కృషి చేస్తానని మాలలను ఒక తాటిపై నడిపేందుకు ఐక్యతతో పని చేస్తానన్నారు. ఈ దిశలోనే తనను జేఏసీ కన్వీనర్ గా ప్రకటించిన జిల్లా జేఏసీ నాయకులు పరంజ్యోతి రావు, అంతోటి పాల్, పీకా కృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సభ్యులు బడికల పుష్పలత, గంధం కల్పన, వెంకీ అఖిల్,పిక్కిలి రవి, గౌతమ్, నల్లబెల్లి వెంకటేశ్వరరావు, జక్కం సాయి,ఉదయ్ కుమార్, అశోక్, మనోజ్, ఉపేంద్ర, చందు, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై ప్రైవేటు ఎలక్ట్రిషన్‌కు గాయాలు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపి వేసేందుకు వెళ్లిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ చాపలమడుగు వెంకటేశ్వర్లు విద్యుత్ ఘాతానికి గురై గాయాల పాలయ్యాడు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మురుగు కాలువ పనులు జరుగుతుండగా విద్యుత్ వైర్లు అడ్డు వచ్చాయి వాటిని తొలగించేందుకు వెంకటేశ్వర్లు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రయత్నం చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో చేతికి, పొట్ట పై భాగంలో స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందించారు.



# త్రివేణి విద్యార్థులే కరాటే పోటీలలో మేటి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఈ నెల 22వ తేదీన హైద్రాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసఫ్గూడ లో “1%ర్% నేషనల్ కరాటే , కుంగ్ ఫు, టైక్వాండో “ఛాంపియన్ షిప్ -2024 లో జూనియర్ విభాగంలో జి. లక్షితా కరాటే కుమిటి విభాగంలో స్వర్ణపతాకాన్ని కైవసం చేసుకోగా, జి.ప్రవస్థి కరాటే కటా విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మరో స్వర్ణపతాకాన్ని సాధించారు.విద్యతో పాటు కరాటేలో శిక్షణను అందిస్తు నేటి సమాజంలో ఆడపిల్లలకు ఆత్మరక్షణ ఆవశ్యకతను తెలియపరిచారు. విజేతలను త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీశ్ అభినందించారు. సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి. సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా అభినందించారు.

# పిఆర్టియు మండల కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం..

## మండల అధ్యక్షులుగా జయకర్, ప్రధాన కార్యదర్శి రమేష్




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో మంగళవారం పిఆర్టియు మండల శాఖ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 30 వేల పైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు- బదిలీలు చేపట్టినందుకు యూనియన్ తరపున ప్రభుత్వాన్ని అభినందించారు. ఉపాధ్యాయులకు కొంతకాలంగా పెండింగ్లో ఉన్న మూడు డీఏలను వెంటనే ప్రకటించాలని, పిఆర్సి గడువు ముగుస్తున్నందువలన పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఎంఈఓ లకు పదోన్నతులపై నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు అనంతరం టిఆర్టియు నూతన కార్యవర్గ ఎన్నికను ఏకగ్రీవంగా నియమించారు. మండల అధ్యక్షులుగా ఏ జయాకర్, ప్రధాన కార్యదర్శి ధారావత్ రమేష్, అసోసియేషన్ అధ్యక్షుడిగా చల్లా భాస్కర్, ఉపాధ్యక్షులుగా బి వెంకటేశ్వరావు, కోశాధికారి టి కృష్ణ, జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీగా జి శంకర్ మహదేవన్, వరప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలుగా ఈ శాంతకుమారి, మహిళా కార్యదర్శిగా ఎం వసుంధర, గౌరవ అధ్యక్షునిగా టి నారాయణను ఏకాగ్రేవంగా నియమించారు. నూతన కార్యవర్గ సభ్యులను యూనియన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా భావంతో మెలగాలి





**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** విద్యార్థులు సేవా భావంతో మెలగాలని వ్యయసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి సభలో డీన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని, పరిసరాల పరిశుభ్రత, చెట్ల పెంపకం, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు మరియు వివిధ అవగాహన కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సమాజం పట్ల సేవ భావంతో మెలగాలి అన్నారు. అనంతరం కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కె గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ కళాశాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి, దేశ సేవలో పాలు పంచుకోవాలి అన్నారు. అనంతరం జాతీయస్థాయిలో జరిగినటువంటి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఎన్ఎస్ఎస్ సేవకులను కళాశాల సిబ్బంది సన్మానించారు. విద్యార్థులు జాతీయ సేవా పథకం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. తరువాత సమాజంలోని రుగ్మతల నిర్మూలనకై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు వివిధ రకాలైనటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎం రాంప్రసాద్, డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ పి రెడ్డి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 25, సెప్టెంబర్ 2024

## ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – అక్టోబర్ 21, 22, 23 తేదీల్లో కొత్తగూడెం క్లబ్‌లో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కార్యదర్శి సందకూరి లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మంచికంటిభవన్‌లో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు అన్నవరపు ఇందిర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలలో మహిళపై అత్యాచారాలు, హింసలు పెరిగిపోతున్నాయని, మహిళకు రిజర్వేషన్ కూడా కల్పించే విధాలపై ప్రభుత్వాలు పనిచేయడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు హామీల వరకే పరిమితం అవుతున్నాయని వీటన్నింటిపై రాష్ట్ర మహాసభల్లో చర్చించనున్నారని తెలిపారు. ఈ మహాసభలకు అధికసంఖ్యలో ప్రజలు, అభిమానులు, వ్యాపార వర్గాలు, మేధావులు, డాక్టర్లు, ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా టౌన్ కార్యవర్గ సభ్యులు శ్యామల, రమ, రజిత, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి జి.భానుమతి



**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్)** – ఈ నెల 28 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్‌లో జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ మీద కానీ, తమకు తెలిసిన వాళ్ల మీద కానీ, బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చునన్నారు. యాక్సిడెంట్, సివిల్, చీటింగ్, చిట్‌పన్డ్, భూ తగాదాలుకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్, కుటుంబ తగాదాలు, బ్యాంకు, టెలిఫోన్, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులను ఈ లోకదాలత్‌లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కోర్టు చుట్టు కక్షిదారులు తిరుగుతు సమయాన్ని వృథా చేసుకోవద్దనే ఉద్దేశంతో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వివిధ కేసులు త్వరగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. సత్వర న్యాయం అందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కేసుల సత్వర పరిష్కారానికి వేదికగా మారుతుందన్నారు.

## రైతులు యాజమాన్యం పద్ధతిలో పంటలు సాగు చేయాలి

### అశ్వారావుపేట సహాయ వ్యవసాయ సంచాలకు పెండ్యాల రవికుమార్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– రైతులు తమ పంటలను యాజమాన్యం పద్ధతిలో సాగు చేయడం ద్వారా చీడపీడలతోపాటు అధిక దిగుబడులు పొందుతారని అశ్వరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) పెండ్యాల రవికుమార్, రైతులకు సూచించారు. మంగళవారం చంద్రుగొండ రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో ఏడిఏ రవికుమార్ రైతులతో కలిసి శాస్త్రవేత్తల వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధిర వ్యవసాయ పరిశోధన క్షేత్రం నుండి డాక్టర్ రుక్మిణీదేవి, డాక్టర్ సుధాకర్, రైతులకు పలు సూచనలు చేశారు. పెసర, మినుము, కంది, పంటల సాగు వివరాలు యాజమాన్యం పద్ధతి గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ శాఖ అధికారి జి వినయ్, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు శ్రీనివాసు, సాయిబాను, అరుణ, రైతులు, పాల్గొన్నారు.

## కార్మికులను మోసం చేస్తున్నారేందుకు



### నికర లాభాలు రూ.4701 కోట్లపై 33% వాటా ఇవ్వాలి

### నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు కష్టించి పనిచేయగా సంస్థకు వచ్చిన పూర్తిస్థాయి లాభాల్లో 33% వాటాను చెల్లించాల్సిందేనని టీబిజీకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణిపై రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యం తగ్గించాలని కొత్తగూడెం ఏరియా పరిధిలో కార్మికులతో కలిసి నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4701కోట్లు నికర లాభం ప్రకటించి ప్రభుత్వం 2289కోట్లు సంస్థ డెవలప్ మెంట్ కొరకు అనిచెప్పి పక్కన పెట్టడం 2412 కోట్లలో 33% ఇస్తామనడం ప్రభుత్వ దొందా వైఖరికి నిదర్శనమన్నారు. 4701కోట్లలో 33%కార్మికులకు పంచగ మిగిలిన 67% సంస్థ డెవలప్‌మెంటు కొరకు వాడలని గతంలో ఎప్పుడూలేనిది కొత్త వరవడితో కొంత అమౌంట్ పక్కన పెట్టడం దొందా వైఖరితో కొంత అమౌంట్ తీసి పంచడం అనేది కార్మికుల కష్టార్జితాన్ని దోచుకోవడమేనన్నారు. రాజకీయ జోక్యం వల్ల సంస్థ మనగడకు, కార్మికులకు ఇబ్బంది కలుగుతుందని, రాజకీయ జోక్యాన్ని తగ్గించలని వెంటనే ప్రకటించిన మొత్తం లాభాలలో నుండి 33% కార్మికులకు వెంటనే డేట్ ప్రకటన చేసి కార్మికుల ఎకౌంటులలో వేయాలని డిమాండ్ చేశారు. రికగ్నైజ్డ్, రిప్రజెంటేషన్ యూనియన్ నాయకులు కార్మికుల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, 4701 కోట్ల రూపాయలు తాము సొంతగా చెప్పిన నికర లాభం కాదని, రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చెప్పినదేనని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు తుమ్మ శ్రీనివాస్, రాసూరి శంకర్, విజయ్, వెంకటేశ్వర్లు, సూరజ్, రాజ్‌కుమార్, గణేష్, రాజేందర్, వెంకట్రావు, పూర్ణ, కార్యకర్తలు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.



## లాభాలను ప్రక్కదారి పట్టిస్తున్న యజమాన్యం.. సమర్థిస్తున్న ఏఐటియుసి : సిఐటియు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**– మండలంలోని కొయగూడెం ఉపరితల గనిలో సిఐటియూ ఆధ్వర్యంలో మంగళవారం పిట్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో 2023–24 సంవత్సరానికి గాను వచ్చిన నికర లాభము రూ .4701 కోట్లు కాగా దానిని మసిబూసి మారేడు గాయ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వము, సింగరేణి యాజమాన్యం కంపెనీ అవసరాలరీత్యా పెట్టుబడుల కోసమని రు. 2289 కోట్ల పక్కకు పెట్టి మిగతా వాటిపై మాత్రమే 33% కార్మికులకు లాభాలు వాటా ప్రకటించటం కార్మికులను మోసం చేయడమేనని పేర్కొన్నారు. నికర లాభాన్ని స్థూల లాభంగా ఏఐటీయుసీ నాయకులు చెప్పటం వారి అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు. అనేక సంవత్సరాలుగా నికర లాభం పై కార్మికులకు లాభాల వాటా ప్రకటిస్తుంటే, ఈ ఏడాది ప్రతి కార్మికుడికి గత సంవత్సరం వచ్చిన లాభాల కంటే రెండు రెట్లు అధికంగా వచ్చేదని దానిని తగ్గించడానికి చేసిన కుట్రనే ఈ లాభాలను పక్కదారి పట్టించడం తప్ప మరొకటి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యజమాన్యానికి ఏఐటీయుసీ నాయకత్వం ఇలా వంత పడటం సరైనది కాదని కార్మికులు అన్ని విషయాలను గమనిస్తున్నారని గతంలో కంటే కార్మికులు వివేకులని అన్ని అంశాలను పరిగనిలోకి తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలియజేసి కంపెనీ పై ఒత్తిడి తీసుకొచ్చి రూ.4701 కోట్ల నికర లాభం పై 33% కార్మికులకు ఇప్పించాల్సిన బాధ్యత గెలిచిన సంఘానికి ఉన్నదని ఆయన అన్నారు. గత ప్రభుత్వము సింగరేణిని అన్ని విధాల ఆర్థికంగా నష్టం చేసిన విధానాలని ఇప్పుటి ప్రభుత్వం కూడా అదేవిధంగా కొనసాగిస్తే కంపెనీ డబ్బును ఇష్టారాజ్యంగా వాడుకుంటే దానికి సింగరేణి యాజమాన్యం వత్తాసు పలికితే సింగరేణి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని, కార్మికులందరూ మెలకోని కంపెనీని కాపాడుకోవడం కొరకు సమయాత్తం కావలసిన అవసరమున్నదని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల లో వాటా ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాపితంగా బస్సు యాత్ర చేసిందని దని ఫలితంగా నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని ఎంత మంది కాంట్రాక్టు కార్మికులు సింగరేణికి ప్రత్యక్షంగా,పరోక్షంగా పని చేసినా వారందరికీ బేషరతుగా ప్రకటించిన రూ 5వేల బొనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పిట్ మీటింగ్ లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి అబ్బాస్, కోయగూడెం బాద్యులు జీ చందర్, సీఐటీయూ టేకులపల్లి మండలం మాజి కార్యదర్శి కడుదుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బిజెపి మండల అధ్యక్షుడు బోగీ కృష్ణయ్య



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య మంగళవారం ఒక పత్రికా ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తిరుమల శ్రీవారు కోట్లాది హైందవ భక్తులకు ఇలవేల్పని ఆ ఏడుకొండలస్వామి ప్రసాదాన్ని ప్రతిభక్తుడు పరమ పవిత్రంగా భావిస్తారని,వారి ఆత్మీయులకు శ్రీవారి ఆశీస్సులు ఈ ప్రసాదం ద్వారా లభించాలని ప్రసాదాన్ని పంపిణీ చేయడం ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఆచారమన్నారు. అంతటి ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన తిరుమల శ్రీవారి ప్రసాదంలో నాణ్యత లోపించడంతోపాటు జంతు సంబంధిత కొవ్వులను కలిపి అపవిత్రం చేసిన ఘటనలో నిజానిజాలను నెగ్గు తేల్చి దానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి దేవాలయంలో భక్తులకు ఇచ్చే ప్రసాదం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా తెలుగు రాష్ట్రాల దేవాదాయ ధర్మాదాయ శాఖలు పర్యవేక్షణ చేయాలని కోరారు.

# 30న చలో హైదరాబాద్ ను విజయవంతం చెయ్యండి

### ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రెండు ఐయఫ్‌టియు ల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐయఫ్‌టియు) రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు జఠంగి వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని,గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి నెలకు రూ 26వేల వేతనం ఇవ్వాలని,ప్రమాద బీమా రూ 10లక్షలు, జనరల్ బీమా రూ 5 లక్షలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐయఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుసారంగపాణి, తెలంగాణప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు తొగర సామెల్ ,సరికొండ నాగేశ్వరరావు ,ఆర్. మోహన్ రావు, రాంశెట్టి నర్సింహారావు, ఎలక రాధాక్రిష్ణ చింతల భాగ్యలక్ష్మి, సపావట్ వెంకన్న, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న విద్యార్థి మహాగర్జన కార్యక్రమం జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, సాగర్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 27న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది విద్యార్థులతో విద్యార్థి మహా గర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, సాగర్ పిలుపునిచ్చారు. స్థానిక పాల్వంచ మండలంలోని ఎస్ఎఫ్ఐ జూనియర్ కళాశాలలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో రామ్ చరణ్ విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు కుప్పలుకుప్పలుగా ఉన్నాయన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై 3 నెలలు గడిచిపోయిన తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. గత 4 సంవత్సరాలుగా 8000 కోట్లకు పైగా స్కాలర్షిప్, ఫీజ్ రియాంబర్స్మెంట్ విద్యార్థులకు అందడంలేదన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో చాలీచాలని మెస్ ఛార్జిలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో వర్షానికి కురుస్తున్న భవనాలకు మరమ్మత్తులు, భావనాలు లేని చోట సొంత భవనాలు నిర్మించాలన్నారు. గురుకులాల్లో సమయం మార్పుల కారణంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ఏర్పాటు చేయాలన్నారు. అన్నిచోట్ల రెగ్యులర్ ఎంఈఓ, డిఈఓ లను నియమించాలన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో 27న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ, నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ భాగస్వామ్యమై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జూనియర్ కాలేజ్ నాయకులు అఖిల్, చరణ్, రవి,నాగబాబు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30వ తేదీన "రోల్ ప్లే" పోటీలు

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరాచారి



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 30వ తేదీన జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కెజిబివి పాఠశాలల విద్యార్థులకు “రోల్ ప్లే” పోటీలు నిర్వహించబడుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో ప్రభుత్వ, జిల్లాపరిషత్, కెజిబివిలో 8, 9వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ పోటీలు పాతకొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడతాయని, దీనిలో ప్రతి పాఠశాల నుండి ఒక టీం అనగా 4 నుండి ఐదుగురు విద్యార్థులు పాల్గొనాలని, వీరంతా కేవలం స్కూల్ యూనిఫాంలోనే పాల్గొనాలని, అలాగే ఎటువంటి వస్తువులు స్టేజ్‌పై ఉపయోగించరాదని, సంభాషణలు కేవలం ఇంగ్లీష్ భాషలోనే ఉండాలని సూచించారు. 1. GROWING Healthy, 2. Nutritious food and well being, 3. Personal safety (personal, mental, emotional & sexual), 4. Safe use of internet, gadgets & media literacy, 5. Substance abuse and its causes and prevention అంశాలలో ఏ అంశము మీదనైనా రోల్ ప్లే చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రతి టీం కి రోల్ ప్లే చేయడానికి 5 నుండి 6 నిమిషాల సమయం ఇవ్వబడుతుందని, జిల్లాస్థాయిలో మొదటి 3 బహుమతులు పొందిన టీంలోని ప్రతి విద్యార్థికి 300, 200, 150 చొప్పున నగదు బహుమతిగా ఇవ్వబడుతుందని, మొదటి బహుమతి పొందిన టీము రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడుతుందని తెలిపారు. కావున జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనాలని సూచించారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థిని విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయుల ద్వారా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజశేఖర్‌కు ఈ నెల 28వ తేదీలోగా అందించాలని పేర్కొన్నారు.

## హారిక నాయుడుకి మంత్రి పొంగులేటి అభినందనలు



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** జిల్లాకు చెందిన అడపా హారిక నాయుడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని హారిక అందుకున్నారు. హారికను మంత్రి పొంగులేటి అభినందించి తన ఆశీస్సులను అందజేశారు. పదవికి న్యాయం చేయాలని సూచించారు.

## మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి - ఎస్సై సురేష్




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయని, ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయని టేకులపల్లి ఎస్సై సురేష్ తెలిపారు. వివాదాలు కావాలా.. రాజీలు కావాలా.. అనేది తెలుసుకొని ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఈ నెల 23 నుండి 28 వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉందని తెలిపారు. ప్రజలు మీకు తెలిసిన వాళ్ళ పై గాని, ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేస్తారని వివరించారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్ కేసులకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన, చిన్నచిన్న దొంగ తనం కేసులతో పాటు ఇతర రాజీ పడదగు కేసులు ఈ మెగా లోకదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తుడు తమ ఆధార్ కార్డు తీసుకుని ఇల్లందు కోర్ట్ కు రావాలని తెలిపారు.

## పాషా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎదగాలి

### డాక్టర్ రేవంత్, సంఘమిత్ర



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న షేక్ మహమూద్ పాషా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎదగాలని ప్రాథమిక వైద్యశాల మండల వైద్యాధికారి అర్వపల్లి రేవంత్, డాక్టర్ సంఘమిత్ర ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో పాష ను ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ పాషా అకుంఠిత దీక్ష కృషి ఫలితంగానే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు వరించిందన్నారు. వాస్తవానికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కూడా పాషా అర్హుడన్నారు.ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ,లో పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నరేష్ ,శ్రీధర్ ,బాబు మురళి, ల్యాబ్ టెక్నీషియన్ పార్వతి ,స్టాఫ్ నర్స్ సునీత పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు, మాదక ద్రవ్యాల అనర్థాలపై తెలంగాణ సాంస్కృతిక కళా బృందం ప్రదర్శన



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బొమ్మెర ముత్యం కళాబృందం కళా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ సాంస్కృతిక సారథి పర్యవేక్షణలో ఆళ్లపల్లి మండలంలోని మైలారం ఆళ్లపల్లి కొమ్ముగూడెం లక్ష్మీపురం తదితర గ్రామాలలో నాలుగు రోజులు పాటు రోజుకు ఒక గ్రామం చొప్పున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని దాని వలన వచ్చే అనర్థాలు గురించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలు పై పాటలు పాడుతూ ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించటం జరుగుతుంది. కళాజాత కార్యక్రమంలో కళాకారులు బొమ్మెర ముత్యం పమ్మి రవి పాగి వెంకన్న,గోవింద గురవయ్య, వెంకట్, నకిరికంటి ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రేఖం భద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ వజ్రా శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టిజిఎస్ పిడిసిఎల్‌లో జరుగు మహాధర్నాన్ని జయప్రదం చేయండి



టివిఏసి జేఏసీ కేటిపిఎస్ బ్రాంచ్ కన్వీనర్ తోట.త్రినాథ్

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** టిజిఎస్ పిడిసిఎల్ లో 2,200 జెఎల్ఎం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది ఇట్టి నోటిఫికేషన్ను తక్షణమే రద్దు చేయాలని టివిఏసి జేఏసీ డిమాండ్ చేస్తుందని కేటిపిఎస్ బ్రాంచ్ కన్వీనర్ తోట.త్రినాథ్ పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ లేబర్ గా ఉన్నటువంటి తాము గత ప్రభుత్వంలో ఆర్టిజన్ గా గుర్తించబడ్డామమని, ఈ గవర్నమెంట్ లోనైనా ఆర్టిశాన్స్ ని కన్వర్షన్ చేసి జేఎల్ఎం పోస్టులలో భర్తీ చేయాలని యాజమాన్యాన్ని కోరారు. టివిఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 26 వ తేదీన ధర్నా కార్యక్రమం కి ఆర్టిజన్స్ కార్మికులు మింట్ కాంపౌండ్ టిజిఎస్ పిడిసిఎల్ సిఎండి ఆఫీస్ వద్దకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహారెడ్డి, కో చైర్మన్ రాములు ఎన్ రమేష్, కమిటీ సభ్యులు టి రమేష్, సాయి కిరణ్, శారద, ప్రభాకర్, సాయిబాబు, రాధాబాయి, ఆర్టిషన్ కార్మికులు పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములు పేరును తొలగించే ప్రయత్నం మానుకోవాలి..

### వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని ప్రయత్నాన్ని ప్రభుత్వం మానుకోవాలని పట్టణ వేద పండితులు, అంతర్జాతీయ అవార్డు గ్రహీత, స్మార్త విద్యాభూషణ బిరుదాంకితులు కామవరపు విజయ మారుతీ శర్మ అన్నారు. తెలుగు రాష్ట్రాలు మద్రాసులో కలిసి ఉన్నప్పుడు తెలుగుజాతి కోసం తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా నిరాహారదీక్ష లు చేసి తెలుగు రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ప్రతి తెలుగువాడు గుర్తుంచుకోవాల్సిన గర్వించదగ్గ పేరు పొట్టి శ్రీరాములుదని అటువంటి మహానీయుల



పేరును తొలగించాలి అనే ఆలోచన రావడమే బాధాకరమన్నారు. తొలగిస్తే దేశంలో ఉన్న తెలుగువారి ఆత్మగౌరవాన్ని కించపరిచినట్లు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే యధావిధిగా ఆయన పేరుని కొనసాగించాలని సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలనుకుంటే వేరే యూనివర్సిటీలను నిర్మాణాలు చేసి వాటికి ఆయన నామకరణం చేస్తే బావుంటుందని అభిప్రాయపడ్డారు.

## వినోభ నగర్ గ్రామంలో వైద్య శిబిరం

### రోగులను పరీక్షించి వైద్యం అందించిన డాక్టర్ వెంకటేశ్వర్లు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వినోభ నగర్ గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం



లో జ్వరం, ఒళ్ళు, కిళ్ల నొప్పులతో బాధపడుతున్న వారిని పరీక్షించి వైద్యం చేసారు.బీపీ షుగర్,వ్యాధిగ్రస్తులకు పరీక్షలు జరిపి మందులను అందించారు. జ్వరంతో తీవ్రంగా బాధపడుతున్న వారి నుండి రక్త నమూనాలు సేకరించారు. సీజనల్ జ్వరాలు,వైరల్ ఫీవర్లు రావడంతొ మండలంలొ చాలా వరకు దీర్ఘకాలిక ఒళ్ళు, కిళ్ల నొప్పులతో ప్రజలు బాధపడుతున్నారు. వినోభనగర్ గ్రామంలొ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని సందర్శించి పరీక్షించారు.వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న వారు ఎటువంటి ఆహార నియమాలు పాటించాలొ వివరించారు. పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుధ్యంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి, గ్రామంలో డ్రై డే పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎమ్, ఆశలు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సమ్మెచేస్తాం








### సిఐటియు ఆధ్వర్యంలో పిఎంహెచ్ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నా

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** గిరిజన సంక్షేమ శాఖ పోస్టుమెట్రిక్ (పిఎంహెచ్) హాస్టల్ వర్కర్ల 20 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని అలాగే ఆసిఫాబాద్ జిల్లాలో డైలీ వేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పీఎంహెచ్ హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్లు, డైలీ వేజ్ వర్కర్లు ప్రజాభవన్‌లో, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రాష్ట్ర నోడల్ ఆఫీసర్ దివ్యకి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ డైలీ వేజ్, అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు మాట్లాడారు. 20 నెలలుగా గిరిజన కార్మికులు వేతనాలు లేకుండా పస్తులు ఉంటున్నారని మంత్రులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి విడనాడాలని వెంటనే బత్తాయి గీతాలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. జూలై రెండవ తేదీన ప్రజాభవన్లో ధర్నా చేయడం చెక్కులను ఆర్థిక శాఖకు పంపించారని రాష్ట్రవ్యాప్తంగా టీం హెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు రావలసిన రూ.12 కోట్ల చెక్కులను జూలై రెండవ తేదీ నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్స్ డిపార్టుమెంట్‌లో పెండింలో పెట్టిన చెక్కులను క్లియరెన్స్ చ్చేసి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో 36 మంది కార్మికులకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా రూ. 10 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని ఫలితంగా ప్రతి కార్మికులు రూ. 8వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు వేతనాలు పెరిగే విధంగా జిల్లా కలెక్టర్ గెజిట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి వేతనాలు రాకపోవటం వలన, కార్మికులకుటుబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. పిల్లల చదువు, వైద్యఖర్చులు, కుటుంబ అవసరాలకు అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందన్నారు. డైలివేజ్ వర్కర్లుగా పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబాలలో వారసులను డైలివేజ్ వర్కర్‌గా నియమించాలని డిమాండ్ చేశారు. వారం రోజులలో ఫైనాన్స్‌లో పెండింగ్‌లో వున్న చెక్కులు క్లియర్ చేపిస్తామని, సమస్యలపై వినతిపత్రం స్వీకరించిన ప్రజాపాలన నోడల్ ఆఫీసర్ దివ్య ప్రజాపాలన ఇన్‌చార్జి జి.చెన్నారెడి మాట్లాడుతూ ఆర్ధిక శాఖ అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో వుంచిన చెక్కులను క్లియర్ చేయించి జీతాలు ఇప్పిస్తామని హామీనిచ్చారు. సమ్మెచేయవద్ధని కార్మికులను కోరారు.గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శితో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని హామ్ని ఇచ్చారు. దసరా పండుగలోపు వేతనాలు ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెచేస్తామని సిఐటియు నాయకులు పెర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అద్యక్షులు టేకం ప్రభాకర్, కార్యదర్శి కె.బ్రహ్మచారి, నాయుకులు కృష్ణమాచారి, హీరాలాల్, జలందర్, జయ, తిరుపతమ్మ, ముత్తయ్య పాల్గొన్నారు.

## వాగులు వంకలు దాటి వైద్య సేవలు

### డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గిరిజన గ్రామాలైన రాయిగూడెం సుద్ధరేవు గ్రామాలలో ఆళ్లపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా గ్రామాలకు వెళ్లేందుకు డాక్టర్ సంగమిత్ర తన సిబ్బందితో కలిసి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నటువంటి వాగును దాటి మరి వైద్య సేవలు అందించారు. అసలే వర్షం కాలం కావడంతో సీజనల్ వ్యాధులైనటువంటి డెంగు, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న ప్రజలకు వారి గ్రామాలకు వెళ్లి వైద్య శిబిరాలు ఏర్పాటు పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేయడమే కాక జ్వరం బాధితులు అధైర్య పడకుండా ఆరోగ్య సలహాలతో పాటు పరిసరాలను పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో వైద్యులు ఆయా గ్రామాలకు వెళ్లాలంటే సరైన మార్గాలు వంతెనలు లేక ఇబ్బందులు పడుతూనైనా వైద్య సేవ అందిస్తున్నటువంటి ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, వైద్య సిబ్బందిని ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ నరేష్ శ్రీధర్ బాబు .ఎన్ఏం రమణ ఆశా సుగుణ సావిత్రి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## జినిక్ సీడ్స్ ఇండియా పంట దిగుబడి పట్ల అవగాహన సదస్సు

### సింహ రకం మక్కలకు అధిక దిగుబడియే మూలం

### కంపెనీ యాజమాని పాల్ రెడ్డి

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని, తీగలంచ గ్రామంలోని గొగ్గల బాబు అనే రైతు సింహ రకం (1134) మక్కల పంటను సోమవారం పరిశీలించారు. ఈ మేరకు జీనెక్స్ సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి పంటపై 500 మంది తగ్గకుండా రైతులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. హైబ్రిడ్ మొక్కజొన్న కంకులు పొడవుగా బలంగా దీనివల్ల అధిక దిగుబడి రావడంతో ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడి సాగుచేసిన మొక్కజొన్నల పంటకు అధిక దిగుబడి రాబడి వచ్చినప్పుడే అసలైన ఆనందం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం పాల్ రెడ్డి మాట్లాడుతూ వి విత్తనంలో పంట పండించిన రైతుకు అధిక దిగుబడి రావడం మండల




రైతులతో పాటుగా డీలర్లకు కంపెనీకి గొప్ప పేరు ప్రఖ్యాతలు లభించిందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు గౌడ్ శెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, వ్యామసాని జనార్ధన్, అనుమల వెంకటేశ్వర్లు, మర్కోడు ప్రడం నారాయణ, కందిమల్ల బసవయ్య, రైతులు, పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ఆదివాసి మానసకు ఆధునాతన కృత్రిమకాలు





ఎస్పై పుష్పాల రామారావు, దాత శ్రీనివాసరావు కృతజ్ఞతలు

**ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ మండలమైన ములకలపల్లి మండలములోని అత్యంత మారుమూల గ్రామమైన పాత గుండాలపాడు గ్రామము నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన కారం మానసకు విజయవాడకు చెందిన శ్రీనివాసరావు సహాకారంతో కృత్రిమ కాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా తన కుటుంబము యొక్క స్థితిగతులు గమనించి తనకు కృత్రిమ కాలు అందించేందుకు కృషిచేసిన ఖమ్మం రూరల్ ఎస్ఐ పుష్పాల రామారావుకు, దాతకు కారం మానస ఆమె కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. చిన్నప్పటినుండి ఎంతో చలాకిగా ఉండి చదువులలో ముందుండేది. 8 వ తరగతిలోఉం డగానే అంతుచిక్కని వ్యాధితో కాలు సెప్టిక్ అయ్యి కొంతకాలానికి ఇంటర్ చదువుతుండగా 2022 సంవత్సరములో కాలు తీసివేశారు. ఈలోగా ఇంజనీరింగ్ సీట్ సాధించినప్పటికి ఆర్థిక ఇబ్బందులకు తోడు వైఖల్యం తోడవడముతో మానసికముగా క్రుంగి చదువు మానివేసి ఇంటివద్దనే ఉంటుండగా గత ఏడాది చలికాలములో ఆ గుడెలకు రగ్గులు అందించేందుకు పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆ గూడెనికి వచ్చిన ములకలపల్లి గ్రామవాసి పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ పుష్పాల రామారావు గమనించి ఆ కుటుంబసభ్యులతో మాట్లాడి ఆమెను ఇంజినీరింగ్ చదివేల తల్లిదండ్రులను ఒప్పించి మరొకవైపు ఆమెకు ప్రొస్తేటిక్ లింబ్ కృత్రిమ కాలు నాణ్యమైంది కావాలంటే లక్షకు పైగా ఖర్చు రావడముతో తనకు పరిచయమున్నా స్వచ్ఛంద సంస్థలను సంప్రదించి మాట్లాడారు. పినపాకకు చెందిన సామాజిక కార్యకర్త తోలేం శ్రీనివాస్ సహకారంతో విజయవాడకు చెందిన శ్రీనివాసరావు ఆర్థిక సహాయముతో హైదరాబాద్‌లోని వజశీశ్రీబఊశీఅ జూతీశీర్ష్టవీఅఎ శ్రీఅఎం సంస్థ ప్రతినిధి జన్ను నాగరాజు, సహకారముతో ఆమెకు విదేశాల నుండి దిగుమతి చేసుకున్న సుమారు రూ. లక్ష వ్యయముతో ఆధునాతనమైన ప్రోస్థటిక్‌లింబ్‌ను ఈ నెల 23వ తేదీన హైదరాబాద్‌లో అమర్చడముతో ఆమె ప్రస్తుతము సాధారణంగా నడుస్తూ ఇంజినీరింగ్ చదువు కొనసాగిస్తున్నది.

# భద్రాచలం సమస్యలపై మరో పోరాటం తప్పదు



**ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందే**

**ప్రభుత్వ భూముల పరిరక్షణకై భద్రాచలంలో కూడా హైడ్రాను అమలు చేయాలి**

**ఏజెన్సీ ప్రాంత గిరిజనులు మోసపోతున్నారు**

**పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీని అందించాలి**

**భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ లుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆర్ రామారావు ల నియామకం**

**టీజేఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర రావు**

**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్) –**భద్రాచలం నియోజకవర్గం లో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో టిజెఎస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు నిర్వహించనున్నట్లు టి జె ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు తెలిపారు. మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా భద్రాచలం విచ్చేసిన ఆయన తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకులు తిప్పన సిద్ధులు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందేనని స్పష్టం చేశారు. ఐదు గ్రామ పంచాయతీల తోనే భద్రాచలం అభివృద్ధి ముడిపడి ఉందని అన్నారు. ఈ విషయంపై ఇరు తెలుగు రాష్ట్ర ముఖ్య మంత్రులు అంగీకారానికి రావాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీల విలీనం ద్వారా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూములు తిరిగి తెలంగాణలో కలపడం వలన ఆలయ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలం నుండి పర్ణశాల వెళ్లాలంటే రెండుసార్లు ఆంధ్ర సరిహద్దులను దాటాల్సి ఉంటుందని దీంతో సరే హద్దు సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల పట్టణంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జా కు గురయ్యాయని, హైదరాబాద్ తరహాలోనే భద్రాచలంలో కూడా హైడ్రాను పటిష్టంగా అమలు అమలు చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో 1/70, పిసా, వాల్టా చట్టాలను అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని, ఏజెన్సీ ఏరియాలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూనే వారి హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం నిర్మాణంతో ఆదివాసీలు తమ ఉనికిని కోల్పోతున్నారని అడవితో మమేకమైన వారి జీవనం ప్రశ్నార్థకమైందని ఆయన అన్నారు. పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ లను గిరిజనేతరులు బినామీ పేర్లతో చేజిక్కించుకొని గిరిజన చట్టాలను తుంగలో తొక్కిఇష్టానుసారంగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని, వీరి చేతిలో అమాయకులైన ఆదివాసీలు మోసపోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఇసుక దోపిడి భారీగా జరిగిందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలుపరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జగన్నాధపురం నుండి భద్రాచలం వరకు సింగిల్ రోడ్డు గా ఉన్న రహదారిని జాతీయ రహదారిగా మార్చి అంతర్రాష్ట్ర సరిహద్దులకు మెరుగైన రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో టీజేఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలను నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం టీఎస్ భద్రాచలం నియోజకవర్గం కో ఆర్డినేటర్లుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆర్ రామారావును నియమించి టీజేఎస్ సభ్యత్వ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవదానం, ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ బెల్లంకొండ నాగేశ్వరరావు, పినపాక నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మూల నాగిరెడ్డి, టీజెఎస్ రాష్ట్ర నాయకులు నబి సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్‌గా గ్రామపంచాయతీలను ఉంచాలి

**పారిశుద్ధ పనుల్లో అశ్రద్ధ వహించవద్దు : డిపిఓ చంద్రమౌళి**





**పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) –** గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు చాలా ముఖ్యమైనవని డిపిఓ చంద్రమౌళి తెలిపారు. మంగళవారం పినపాక మండలంలో డిఎల్ పిఓ సుధీర్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. భూపాలపట్నం, పినపాక, జానంపేట గ్రామపంచాయతీలను సందర్శించి చెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి తయారు చేసే ఎకోబ్రిక్స్ తయారీని సైతం ఆయన పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేటట్లు చూడాలని ఆ చెత్తలో ప్లాస్టిక్‌ని వేరుచేసి ఎకోబ్రిక్స్‌గాను, కంపోస్ట్‌గాను తయారు చేయాలని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు సూచించారు. ఇంటి పన్ను వసూలు విధానంలో జాప్యం లేకుండా చూడాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చాలా ముఖ్యమని మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వారంలో 2 రోజులు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మన గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని అదే మన గోల్ అని తెలిపారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయటం వల్ల గ్రామాలు స్వచ్ఛతను సంతరించుకుని వ్యాధులు దరిచేరని సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం రహదారి ఆక్రమిత విస్తృత పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటి వెంకటేశ్వర్లుకి నివాళులర్పించిన సాబిర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బంగారుచెలక మాజీ సర్పంచ్ తాటి రాధా భర్త సిపిఐ సీనియర్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు సోమవారం అర్ధరాత్రి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. నివాళు లర్పించిన వారిలో నేరెళ్ల రమేష్, సీపీఐ నాయకులు లగడపాటి రమేష్ చంద్, దారా శ్రీనివాస్ , భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తెలిక పుల్లయ్య,సిపిఐ సీనియర్ నాయకులు కంటెం శేఖర్, తాటి హరీష్, జోగా రాజబాబు, కుంజా ముత్తయ్య, తదితరులు ఉన్నారు.

# ఎస్ జి ఎఫ్ గేమ్స్ బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో అశ్వారావుపేట జోన్ పరిధిలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆటలపోటీలను నిర్వహించారు. ఈ పోటీల ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు. ఈ క్రమంలో ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందించి జిల్లాస్థాయికి ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యే జారెను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎం ఆర్ ఓ చందా నరేష్



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలో తుఫాను కారణముగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు అప్రమత్తం గా ఉండాలని, చెరువులు, వాగుల ప్రవాహం ఉన్న ప్రదేశాలకు, చేపల వేటకు వెళ్లకూడదని ఎం ఆర్ ఓ చందా నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో ఎటువంటి వరద నీరు వచ్చినను సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయి, కాబట్టి ఈ పరిస్థితి సద్దుమనిగే వరకు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# అక్టోబర్ 9న సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు

## ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు ఒక్కొక్కరికి రూ.25 వేలు


## కాంట్రాక్టు కార్మికుల కు బోనస్ చెల్లింపు పై తక్షణమే విధివిధానాలు ఖరారు

## అధికారులను ఆదేశించిన సంస్థ సీఎండీ ఎన్. బలరామ్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )–రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను అక్టోబర్ 9వ తేదీన చెల్లించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా నుంచి వీసీ ద్వారా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు , మంత్రివర్గ సభ్యులు, సింగరేణి సంస్థ 2023– 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని అనగా రూ 796 కోట్ల ను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి చరిత్ర లో ఇది అత్యధికం కావడం విశేషం.

**తొలిసారిగా కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా...**

సింగరేణి లో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానాలను రూపొందించాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన



వారి వివరాలు, వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.

**ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు ఒక్కొక్కరికి రూ.25 వేలు**

లాభాల వాటా బోనస్ తో పాటు సింగరేణి సంస్థ ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ అడ్వాన్స్ ను సింగరేణి ఉద్యోగులకు చెల్లించాలని సీఎండీ ఆదేశించారు. ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ ను చెల్లించనున్నారు. దీని కోసం సంస్థ రూ 95 కోట్ల ను కేటాయించినట్లు తెలిపారు. సెప్టెంబరు నెల జీతాలతోపాటే ఈ పండుగ అడ్వాన్స్ సొమ్మును కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లాభాల వాటా బోనస్... పండుగ అడ్వాన్స్ చెల్లింపుకు రంగం సిద్ధం లాభాల వాటా బోనస్, పండుగ అడ్వాన్సులు కలిపి దాదాపు రూ 900 కోట్లను సింగరేణి ఉద్యోగులకు చెల్లించనున్న నేపథ్యం లో సింగరేణి సిబ్బంది వ్యవహారాలు, ఆర్థిక విభాగాలు తగు ఏర్పాట్లు చేయాలని సీఎండీ ఆదేశాలు జారీ చేశారు.

# ఇల్లందు ఎఫ్ డీ ఓ కరుణావత్ వెంకన్న విధులనుండి తొలగింపు



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కరుణావత్ వెంకన్నను అటవీశాఖ ఉన్నతాధికారులు ఉద్యోగం నుండి తొలగించారు. వివరాల్లోకి వెళితే ఇల్లందులో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా2016 నుండి 18 వరకు పనిచేసిన కాలంలో పూ సపల్లి వద్ద ప్రత్యాన్మాయ అటవీ భూములను సంబంధించిన ఏర్పాట్లలో అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలు రావడంతో అధికారులు విచారణ జరిపి జరిపారు. అటవీశాఖ ఉన్నతాధికారుల విచారణలో ఆయనపై ఆరోపణలు రుజువు కావడంతో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డోబ్రియాల్ వెంకన్నను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

# భద్రాచలం సేవాలాల్ సేన మండల అధ్యక్షులుగా బోడ వీరేందర్ నాయక్

భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)– మండలం కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమని ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాచలం మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షులు గా బోడ వీరేందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రమేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, మండల కార్యదర్శి అజ్మీర నవీన్ నాయక్, మండల గౌరవ అధ్యక్షులు భూక్య రవి నాయక్, మండల అధికార ప్రతినిధి వాంకుడోత్ తావు నాయక్ ను నియమించడం జరిగిందన్నారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు. త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని, అన్ని రంగాల్లో అమలు చేయాలని, అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలన్నారు. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి



హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని అన్నారు గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్ సేన ఎల్లప్పుడూ వెంట ఉంటదని అన్నారు.మండల అధ్యక్షులు బోడ వీరేందర్ నాయక్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ , జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సీతారాం నాయక్, సురేష్ నాయక్, శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 14 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## ఓ ఇంట్లో నిలువలను గుర్తించిన టాస్క్ ఫోర్స్,పోలీసులు

## పోలీసుల అదుపులో 4 గురు వ్యక్తులు

జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని ఓ వ్యక్తి కి చెందిన ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ ఎస్సై జలకం ప్రవీణ్,జూలూరుపాడు పోలీసులు సంయుక్తంగా దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. పాపకొల్లు గ్రామంలోని ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ నిలువ ఉంచారన్న సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రవీణ్ తమ సిబ్బంది,జూలూరుపాడు పోలీసులు దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య ఘటన వివరాలను వెల్లడించారు. పాపకొల్లు గ్రామం నిమ్మటూరి సత్యం ఇంట్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడుతున్న రేషన్ బియ్యాన్ని,లబ్ధిదారుల వద్ద నుండి గరిక రామారావు,కొట్టే నరసింహారావు,వాంకుడోత్ రఘు అనే వ్యక్తులు కొనుగోలు చేసి నిలువ ఉంచారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో జూలూరుపాడు పోలీసు,కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులతో సంయుక్తంగా కలిసి దాడి చేసి ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు 14 క్వింటాళ్ళ 40 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీన పరుచుకొన్నామనితెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన, కొనుగోలు చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసారు. అక్రమ రేషన్ బియ్యం కొనుగోలు చేసి నిలువ ఉంచిన ఘటనలో మరెవరైనా వ్యక్తులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు జరుగుతుందని,పూర్తి వివరాలు త్వరలో తెలియజేయబడతాయని హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య వెల్లడించారు.

## ఇళ్ల స్థలాల కోసం ఎమ్మెల్యేలు కలిసిన జర్నలిస్టులు



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

కామేపల్లి మండల జర్నలిస్టులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి జర్నలిస్టులు తీసుకువచ్చారు. స్పందిం చిన ఎమ్మెల్యే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క పథకాన్ని వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్వితరణ



వైరా.సూర్యమేజర్ న్యూస్:u

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో వైరా సాయిబాబా మందిరం లో కొణతాలపల్లి నగేష్ పుట్టినరోజు వేడు కలు ఘనంగా నిర్వపిాంచారు లయన్స్ సభ్యులు అమ్మ వాటర్ ప్లాంట్ అధినేత నగేష్ పుట్టినరోజు పురస్కరించుకొని వైరాకు చెందిన గరిడేపల్లి సత్యవతి అనే మహిళకు రాయతి తో కూడిన కుట్టు మిషన్ ను ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీద గా వైరా సాయిబాబా మందిరంలో క్లబ్ సభ్యులుతో కలసి అందించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సభ్యులంతా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ నుండి జీవనోపాధి కోసం అనేక ముంది మహిళలకు రాయితీతో కూడిన కుట్టు మిషన్లు అందించామని తెలిపారు. చాలామంది మహిళలు సద్వినియోగం చేసుకుని కుటుంబ పోషణకు తోడ్పడుతున్నారని అన్నారు.

క్లబ్ నుండి అందించిన వాటిని లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ దాస్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత క్లబ్ మహిళా కోఆర్డినేటర్ గద్దె నీరజ కట్ల సురేష్ గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ దారెల్లికోటయ్య పిచ్చిరెడ్డి రంగా సత్యనారాయణ తాటికొండరాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ల్యాబ్‌ల పై పర్యవేక్షణ చేయాలి

### -పర్యావరణ పరిరక్షకులు జిల్లా డబ్ల్యూ.ఇ.ఓ అధ్యక్షులు శ్యామ్ కుమార్



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-

ప్రైవేట్ ల్యాబ్ ల పై పర్యవేక్షణ చేయాలని పర్యావరణ పరిరక్ష కులు జిల్లా డబ్ల్యూ.ఇ.ఓ అధ్యక్షు లు పుధారీ శ్యామ్ కుమార్ మం గళ వారం ఓకే ప్రకటనలో కోరారు. వాతావరణ మార్పులతో ప్రజలు తీవ్ర అస్వస్థతకు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వా మెడికల్ అధికారులు ఎంత చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేట్ ల్యాబ్ శుభ్రంగా లేదనీ టెస్ట్ లకు అక్కడికి వచ్చిన రోగులు ప్రశ్నిస్తే చేస్తాం చూస్తామని మాట దాటుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు ప్రవేట్ ల్యాబ్ ల పై నజర్ వేయాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వ పెద్దలారా...మాపై "కారుణ్యం" చూపండి!



వైరా. తల్లాడ.సూర్య మేజర్ న్యూస్:-

రెవెన్యూశాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తూ మృతి చెందిన వీఆర్ఏల కుటుంబాలపై సర్కార్ కారుణ్యం చూపడం లేదని, వీఆర్ఏల వారసులకు వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలని వీఆర్ఏ వారసుల సంఘ మండల అధ్యక్షుడు ఎస్.కె మొహిద్దిన్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన సంఘ సభ్యుడైన అమర్లపూడి రాజేష్ తో కలిసి మంగళవారం స్థానిక తహసిల్దార్ రవికు మార్కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మొయిద్దీన్ మాట్లాడుతూ తమకు ఉద్యోగాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతోందనీ,దరఖాస్తులు పట్టుకుని ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే జీవో 81ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం 3,797మంది 61 ఏళు పైబడిన వారి వారసులకు ఉద్యోగ నియామకం కోసం జీవో నెంబర్ 81,85 జారీ చేసిందని,ఈ జీవోలపై స్టే ఉన్న కారణంగా నియామక ఉత్తర్వులు ఇవ్వలేదనీ వారు గుర్తు చేశారు.హైకోర్టులో జీవో నెంబర్ 81పై ఉన్న స్టేను ఎత్తివేసిందని చెప్పారు. 20,555 మందిలో 16,758 మంది వివిధ శాఖల్లో వారి అర్హతను బట్టి నియామక ఉత్తర్వులు,ఐడీలు కూడా పొందారని వివరించారు. మిగిలిన 3,797 మందికి ఇప్పటివరకు ఎలాంటి నియామక ఉత్తుర్వులూ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని వీఆర్ఏల వారసులకు నియామకాలు చేపట్టాలని కోరారు.81,82 జీవో ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసుల వివరాలు సీసీఎల్ఏ ఆదేశాల మేరకు తహసీ ల్దారు కార్యాలయాల నుంచి కలెక్టరేట్లు డేటాను సేకరించిందని చెప్పారు.వారసుల వివరాలలో భాగంగా జీవో ప్రకారం విద్యార్హతలు సర్టిఫికెట్లు, ఫ్యామిలీ నెంబర్,నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు, అఫిడవిట్ ,కుల,ఆధాయ,నివాస ధ్రువ పత్రాలు ప్రభుత్వానికి సమర్పించారని కానీ నెలలు గడిచినా వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు జారీ చేయలేదని వారి ఆవేదనను వ్యక్తపరిచారు.

## 14 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### -ఓ ఇంట్లో నిలువలను గుర్తించిన టాస్క్ ఫోర్స్,పోలీసులు

### -పోలీసుల అదుపులో 4 గురు వ్యక్తులు

జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)

మండల పరిధిలోని ఓ వ్యక్తి కి చెందిన ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ ఎస్సై జలకం ప్రవీణ్,జూలూరుపాడు పోలీసులు సంయుక్తంగా దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. పాపకొల్లు గ్రామంలోని ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ నిలువ ఉంచారన్న సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రవీణ్ తమ సిబ్బంది,జూలూరుపాడు పోలీసులు దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య ఘటన వివరాలను వెల్లడించారు.పాపకొల్లు గ్రామం నిమ్మటూరి సత్యం ఇంట్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడుతున్న రేషన్ బియ్యాన్ని, లబ్ధిదారుల వద్ద నుండి గరిక రామారావు,కొట్టే నరసింహారావు, వాంకుడోత్ రఘు అనే వ్యక్తులు కొనుగోలు చేసి నిలువ ఉంచారని తెలిపారు.మధ్యాహ్నం 3 గంటల సమయంలో జూలూరుపాడు పోలీసు,కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులతో సంయుక్తంగా కలిసి దాడి చేసి ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు 14 క్వింటాళ్ళ 40 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీన పరుచుకొన్నామనితెలిపారు. అక్రమ రేషన్ బియ్యం కొనుగోలు చేసి నిలువ ఉంచిన ఘటనలో మరెవరైనా వ్యక్తులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు జరుగుతుందని,పూర్తి వివరాలు తెలియజేయ బడతాయని హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య వెల్లడించారు.

## కల్లూరు మండల విద్యాశాఖాధికారిణిగా (ఎఫ్ ఏ సీ) పత్తిపాటి నివేదిత



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 24

పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదితను మండల విద్యాశాఖ అధికారిణిగా ఎంపిక చేసినట్లు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న మండల సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఈ అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు .అందులో భాగంగా కల్లూరు హై స్కూల్ ఎంఈఓ బాధ్యతలు పత్తిపాటి నివేదితకు అప్పగించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం నివేదిత బాధ్యతలు మండల లో ఉన్న అన్ని పాఠశాలలు గురించి ఆమె చూడాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ ఎంఈఓ బాధ్యతలు నాకు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర సర్కారుకు మండల ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు ఉన్నతాధికారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అందులో బాగంగా పి ఆర్ టి యు టి ఎస్ మండల విద్యాశాఖ వారు ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## సెకండ్ హ్యాండ్ బైకులు కొనుగోలు చేసే ముందు కచ్చితంగా డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ చేసుకోవాలి పోలీస్ కమిషనర్




సూర్య మేజర్ న్యూస్:-

సెకండ్ హ్యాండ్ బైక్‌ను కొనుగోలు చేసే ముందు వినియోగదారులు ఖచ్చితంగా డాక్యుమెంట్స్/పత్రాలు వెరిఫికేషన్ చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఓ ప్రకటన తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిర్వహిస్తున్న విస్తృత తనిఖీలో సెకండ్ హ్యాండ్ ఫైనాన్స్ ద్వారా తీసుకున్న ద్విచక్ర వాహనాలకు సరియైన పత్రాలు, నెంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్ లేకుండా పట్టుబడిన నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని సెకండ్ హ్యాండ్ ఆటో ఫైనాన్స్ లో వున్న వాహనాల పత్రాలు తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు. కొంతమంది సెకండ్ హ్యాండ్ ఫైనాన్సర్లు ఫైనాన్స్ లో తీసుకున్న వాహనాలకు నెలవారీ వాయిదాలు చెల్లించలేని ద్విచక్ర వాహనాలను నిభందనలు విరుద్ధంగా సీజ్ చేసి ఫ్రెష్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేకుండా బహిరంగ వేలం ద్వారా పత్రాలు లేకుండా, రిజిస్ట్రేషన్ చేయకుండా అమ్మేసి మిగతా డబ్బు రికవరీ చేసుకుంటున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు.

ముఖ్యంగా ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే పత్రాలు పరిశీలించి ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎద్దైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు.ఉద్దేశ్యపూర్వకంగా నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశించామని తెలిపారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేయాలని, అలాగే చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. వాహనాల కొనుగోలు సమయంలో అయా వాహనలపై పోలీసు కేసులు నమోదు చేశారో లేదో తెలుసుకోవాలని, బీమా, ఆర్‌సి బుక్, ఛేసిస్ నంబర్, తయారీ తేదీ, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి అన్ని పత్రాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు.